18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 20 మార్చి 2025 | పేజీలు 15

## అనంతలో రతన్‌టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు

**అవసరమైన భూసేకరణ చేపట్టాలి**

**కలెక్టర్ వినోద్ కుమార్**

అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి



జిల్లాలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు చేయనుండగా, ఇందుకోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలోని జిల్లా స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయం వద్దనున్న భూమిని, సెంట్రల్ యూనివర్సిటీ అడ్మిన్ బిల్డింగ్ ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ కంపెనీల భాగస్వామ్యంతో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల్యాబ్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతోందని, ఇందుకోసం అవసరమైన భూసేకరణ చేపట్టాలన్నారు. రాయలసీమకు సంబంధించి అనంతలో రతన్ టాటా ఇన్నోవేషన్ సెంటర్ ల్యాబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సెంటర్ కోసం నగరంలో ఎక్కడెక్కడ స్థలం ఉంది అనేది పరిశీలించాలని, 24 గంటల్లోగా స్థల పరిశీలన చేయాలని

మిగతా 4లో

- ఇక్కడ జరుగుతున్న అవినీతి బాగోతంపై ఉన్నతాధికారులకు నివేదిక
- నేడో రేపో "రద్దు"కు రెవెన్యూ యంత్రాంగం రంగం సిద్ధం
- అక్రమ నిర్మాణాలపై చర్యలకు సన్నద్ధం
- క్రయవిక్రయదారుల్లోనూ ఆందోళన
- మా పొట్ట కొడితే ఫలితం అలాగే ఉంటుంది... బాధిత ప్లంబర్

650-2 సర్వేనెంబర్‌లో అన్ని బోగస్ పట్టాలుగా గుర్తింపు

# నో రికార్డ్.. అంతా 'ఫేక్'

**పట్టణంలో వివాదాస్పదంగా మారిన అత్యంత విలువైన 650-2 సర్వే నెంబర్లో పొందిన పట్టాలని బోగస్ పట్టాలుగా రెవెన్యూ యంత్రాంగం తేల్చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ఆ సర్వే నంబర్లు పట్టాలి ఇచ్చినట్లు ఎక్కడ రెవెన్యూ రికార్డులు లేకపోవడంతో రెవెన్యూ అధికారులే ఆశ్చర్యానికి గురయ్యే పరిస్థితి ధర్మవరం పట్టణంలో చోటుచేసుకుంది.**

ధర్మవరం మేజర్ న్యూస్:

చివరికి నో రికార్డ్.. అంతా ఫేక్ అంటూ రెవెన్యూ అధికారులు నిర్ధారించినట్లు ఆ శాఖ వర్గాల ద్వారా తెలుస్తోంది. దీంతో ప్లంబర్స్ యూనియన్ లోని కొందరు నాయకుల అవినీతి బాగోతం ముందు నుయ్యి వెనుక గొయ్యిలా మారింది. ఇక్కడ ఫేక్ పట్టాల మాటున అక్రమ నిర్మాణాలు సాగిస్తున్న వాటిపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. ప్రభుత్వ భూమిలో బోగస్ పట్టాలు పొంది రూ.60 కోట్ల విలువైన భూములు దొబ్బేయడంలో భాగంగా నిర్మాణాలు సాగిస్తుండడంపై అధికారులు సీరియస్ గా పరిగణించినట్లు తెలుస్తోంది. దీంతో నేడో రేపు 650-2 సర్వే నెంబర్ ను పూర్తిగా రద్దు పరచేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం.


సూర్య
17 Mar 2025 - Page 1
ధర్మవరంలో
650-2 సర్వే నెంబర్లో భూ దోపిడీ దారులకు వత్తాసు
అక్రమార్కులకు అధికార పార్టీ అండదండలు
ఎందుకిలా జరుగుతోంది
02
ధర్మవరం మేజర్ న్యూస్
కూటమి నాయకులు వెనకేసుకుని రావడం వెనుక మతలబు ఏంటో?

02



శింగనమల మండలంలో ప్రైవేట్ స్కూల్స్

## యాజమాన్యాల బరితెగింపు..!

**ఫీజుల కోసం క్లాసురూంలో విద్యార్థులను నిలబెడుతున్న వైనం...మరికొన్ని పాఠశాలలో ఇంటికి పంపిస్తున్న వైనం...!**

**వామ్మో.. ప్రైవేట్ బడి.. ఆ పేరు ఎత్తితేనే దడుసుకుంటున్న తల్లిదండ్రులు..!**

**వేలకు వేలు అధికారులకు సమర్పిస్తున్నామంటూ విమర్శలు గుప్పిస్తున్న యాజమాన్యాలు....!**

**అనుభవజ్ఞులైన స్టాఫ్ కరువే...పిల్లలు కూర్చునేందుకు బల్లలు కూడా కరువేనా...!**

**ప్రైవేట్ పాఠశాలల వైపు కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు...!**

04

**బ్రహ్మరథం, తిరు వీధులు, ఆలయంలో పర్యటించిన జిల్లా ఎస్పీ వి. రత్న**

**బ్రహ్మరథం గమనాన్ని డ్రోన్, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వి. రత్న**

# నేడు శ్రీవారి బ్రహ్మరథోత్సవం



## శ్రీవారి బ్రహ్మరథోత్సవానికి భారీ బందోబస్తు



కదిరి, మేజర్ న్యూస్: కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం (నేడు) ఉదయం 8 గంటలకు శ్రీవారి బ్రహ్మ రథోత్సవం ప్రారంభమవుతుంది. బ్రహ్మరథం పై ఆసీనులైన స్వామివారిని దర్శించుకునేందుకు కదిరి, ఉమ్మడి అనంతపురం జిల్లా, ఇతర జిల్లాల, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లోని భక్తులు లక్షల సంఖ్యలో రథోత్సవంలో పాల్గొంటారు. శ్రీవారికి దవనం, మిరియాలు సమర్పించి మొక్కు బడులు తీర్చుకుంటారు. శ్రీవారికి నిత్య కైంకర్యాలు అనంతరం మంట పోస్తవంతో తిరువీధుల్లో రథం వద్ద పుణ్య వచనం బలిహరణ కుంభహారతి నిర్వహిస్తారు. అనంతరం రథంపై స్వామి వారి ఆరాధన, అక్షతారోహణం, యార తారణం తదుపరి రథ చలనంతో శ్రీవారి బ్రహ్మ రథోత్సవం వైభవంగా నిర్వహిస్తారు.

ఈ కార్యక్రమానికి కదిరికి చెందిన కరే నాగరాజు అండ్ బ్రదర్స్, సుందరరాజు అండ్ బ్రదర్స్, కరే పాండు రంగయ్య అండ్ సన్స్, కరే అశ్వర్థ నారాయణ అండ్ బ్రదర్లు ఉభయ దారులకు వ్యవహరిస్తారు.

మిగతా 3లో



సూపర్ స్పెషాలిటీలో

## ఉద్యోగి కర్ర పెత్తనం?

**సూపర్ స్పెషాలిటీలో కాంట్రాక్టు ఉద్యోగి జులుం**

**వైద్యాధికారులు అంటే లెక్కలేని తనం..**

**తోటి ఉద్యోగులను సైతం లెక్కచేయని వైనం**

**ఆమె తీరుపై సర్వత్రా విమర్శలు**

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి అనుబంధంగా కొనసాగుతున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉద్యోగి తన కర్ర పెత్తనంతో తోటి ఉద్యోగులను తీవ్ర అవస్థలకు గురి చేస్తున్న వైనం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. కనీసం ఆమె ప్రభుత్వ ఉద్యోగి కాదు. కేవలం సాధారణ కాంట్రాక్ట్ ఉద్యోగి. ఆమె కూడా ఇతరుల లాగా కాంట్రాక్ట్ ప్రాతిపదికన

మిగతా 2లో

## పిడిఎస్ రేషన్ షాపు నందు ఈ కేవీసీ నమోదు చేయించాలని కోరిన డిప్యూటీ తాసిల్దార్ బసవ కుమార్



డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని పిడిఎస్ రేషన్ షాపు నందు డీలర్లు తమ పరిధిలో ఉండే రేషన్ కార్డుదారులకు ఈ కేవైసీ తప్పని సరిగా నమోదు చేయించాలని ఉప తాసిల్దార్ బసవకుమార్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## సాంకేతిక విద్య... ఉజ్వల భవిత : జయన్న

### వివిధ రకాల కంప్యూటర్ డిప్లొమా కోర్సులతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు



గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : ఉన్నత చదువులతో పాటు మారుతున్న టెక్నాలజీ పరంగా ప్రతీ ఒక్కరూ సాం కేతిక పరిజ్ఞానాన్ని అలవరుచు కొని నూతన నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి నిరంతరం ప్రయత్ని స్తూ ఉండాలని యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ టి.జయన్న ఒక ప్రకటనలో తెలిపారు. పేద మధ్య తరగతి విద్యార్థులు సాంకేతిక విద్య వైపు అడుగులు వేస్తే భవిష్యత్తు బంగారు బాట అవుతుంది. సాంకేతిక విద్య ను పూర్తి చేసిన తర్వాత దానిని పునాది గా చేసుకుని విద్య ఉపాధి అవకాశాలు అందుకోవచ్చు. **కోర్సులు ఇలా :** గుంతకల్లు, గుత్తి, అనంతపురం, హిందూపురం, ఆదోని తదితర మా బ్రాంచిలలో దాదాపు 15రకాల డిప్లొమా కోర్సులకు గత 18 సంవత్సరాలు గా శిక్షణ ను అందిస్తూ మా వంతు సాయంగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు సేవా రత్న పురస్కారం లభించింది. (అమ్మ నాన్న ఇద్దరు లేని విద్యార్థులకు గుంతకల్లు లో ఉచితంగా కంప్యూటర్ శిక్షణ ను అందిస్తున్నాము) శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగులకు చాలా మంది కి వివిధ ప్రైవేట్ రంగాలలో మా సంస్థ ద్వారా అవకాశాలు కల్పించడం జరిగింది.

**సద్వినియోగం చేసుకోవాలి - సంస్థ డైరెక్టర్ జయన్న :** ఈ వేసవి కాలం సెలవుల్లో కూడా పాఠశాల మరియు డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, పీజి విద్యార్థులకు మరియు నిరుద్యోగులు కంప్యూటర్ శిక్షణ అందిస్తూ, మోటివేషన్ తరగతులు నిర్వహిస్తూనే నైపుణ్యాలను పెంపొందించు కోవడా నికి విద్యార్థులకు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుకోవడానికి తగిన శిక్షణను అందిస్తూ ముందుకు వెళుతున్నాం. సాంకేతికత పై ఆసక్తి ని పెంచుకోవాలని సంస్థ డైరెక్టర్ టి జయన్న తెలిపారు.

## హిందీ పరీక్షకు 13మంది విద్యార్థులు గైర్హాజరు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : బుధవారం జరిగిన హిందీ పరీక్షకు 13మంది విద్యార్థులు గైరాజర య్యారని ఎంఈఓ మల్లారెడ్డి తెలిపారు. ఎంఈఓ మాట్లాడుతూ మండల కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తున్నామని, 1.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, 2.శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ , రెండు పరీక్ష కేంద్రాలలో422 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 409 మంది విద్యార్థులు పరీక్షలు రాయడం జరిగిం దని 13మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదని ఎంఈఓ తెలిపారు.

## నేడు వ్యవసాయ సిబ్బందికి శిక్షణ

### మండల వ్యవసాయ అధికారి శుభకర్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ వ్యవసాయ డివిజన్ స్థాయి వ్యవసాయ సిబ్బందికి నేడు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం ఉంటుందని స్థానిక మండల వ్యవసాయ అధికారి శుభకర్ తెలిపారు. మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వ్యవసాయ డివిజన్ లోని నాలుగు మండలాల నుంచి వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది కి కెపాసిటీ బిల్డింగ్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. శిక్షణ కార్యక్రమానికి ఆత్మ పిడి మద్దిలేటి, జిల్లా వ్యవసాయ అధికారిని, డి ఆర్ సి సిబ్బంది శిక్షణ ఇస్తారని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం సమావేశ భవనంలో జరిగే శిక్షణ కార్యక్రమానికి నాలుగు మండలాల నుంచి మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది తప్పకుండా హాజరు కావాలని ఏవో శుభకర్ కోరారు.

# నో రికార్డ్... అంతా 'ఫేక్'

▸▸ మొదటి పేజీ తరువాయి

### బోగస్ పట్టాలు గా ఎలా నిర్ధారించారంటే...

ఎవరికైనా అర్హులైన వారికి పట్టాలు పొందాలంటే అది కేవలం తాసిల్దారు మాత్రమే ఇవ్వాల్సి ఉంటుంది. అందులో వీఆర్వో తో పాటు ఆర్ఐ సంతకం కూడా ఉండాలి. ఆలా ఇచ్చిన పట్టాల పై ప్రత్యేక నెంబర్ తో కూడిన కోడ్ ను పొంద పరుస్తారు. ఆ కోడ్ ను రెవెన్యూ రికార్డుల్లోకి పొందపరచి భద్రంగా ఉంచుతారు. తర్వాత ఎంతమంది తహసిల్దార్లు మారిన కోడ్ ఆధారంగా ఆ ఫైల్ ను బయటకు తీసి అది నిజమైన పట్టాన లేదా బోగస్సా అని తేల్చడానికి వీలుంటుంది. గత ప్రభుత్వ హయాంలో 650-2 సర్వే నెంబర్లు 76 మందికి పట్టాలి ఇచ్చినట్లు చూపిస్తున్నారు. ఇవి కేవలం ప్లంబర్స్ యూనియన్ లోని ముగ్గురు వ్యక్తులతో పాటు వైసీపీకి చెందిన పలువురికి దక్కినట్లు ఆ పట్టాల ద్వారా తెలుస్తోంది. ఆ పట్టాపై గతంలో పనిచేసిన రమేష్ బాబు సంతకం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే వాటిని రికార్డులో పొందపరచకపోవడంతో నిజంగానే రమేష్ బాబు సంతకం చేశాడా మరేవరైనా ఆయన సంతకం చేశారా అన్నది కూడా నిర్ధారించాల్సి ఉంటుంది. ఏది ఏమైనా కోర్టుకెళ్లన వారికి, నిజమైన ప్లంబర్స్ పట్టాలు దక్కకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. బాధితులంతా ఏకమై సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, పలువురి నాయకులను కలిసి ఇక్కడ జరిగిన అవినీతి బోగస్ పట్టాలపై వివరించినట్లు తెలుస్తోంది. వీటిపై సిపిఐ నాయకులు మధు ప్రత్యేక చొరవ చూపి అధికారులపై ఒత్తిడి తీసుకురాగా అసలు నిజం బయటపడింది.

### నేడో రేపో రద్దుకు సన్నద్ధం..

650-2 సర్వే నంబర్ లో బోగస్పట్టాలుగా నిర్ధారించి ఆ సర్వే నెంబర్ ని రద్దు పరచేందుకు రెవెన్యూ అధికారులు రంగం సిద్ధం చేసినట్లు రెవెన్యూ వర్గాలే పేర్కొంటున్నాయి. 2023 చివరిలో అప్పటి తాసిల్దార్ రమేష్ బాబు పట్టాలి ఇచ్చినట్లు ప్లంబర్స్ లోని కొందరు వ్యక్తులు పేర్కొంటున్నారు. వాటి ఆధారంగా అపట్టా పొందిన వారు కొందరు నిర్మాణాలు చేపట్టగా మరికొందరు ఖాళీ గానే ఉంచారు. ప్లంబర్ యూనియన్ మాటున ముగ్గురు నాయకులతోపాటు అప్పటి అధికార పార్టీకి చెందిన కొందరు వైసిపి నాయకులు ఎవరికివారు ఆ భూమిలోని పట్టాలను దోచేసినట్లు తెలుస్తోంది. వీటిపై ప్రజా సంఘాలు సీరియస్ గా తీసుకొని ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. రెవిన్యూ అధికారులు ఆ సర్వే నెంబర్లు ఎవరెవరు పట్టాలుపట్టాలు పొందారు? ఎన్ని పట్టాలు పొందారు? అందులో నిజమైన ప్లంబర్స్ ఎవరున్నారన్నదానిపై విచారించగా ఆ సర్వే నెంబర్ లో పట్టాలిచ్చినట్లు రికార్డులే లేకపోవడంతో ఆశ్చర్యపోవడం అధికారుల వంతైంది. దీంతో ప్రస్తుతం ఉన్న పట్టాలను బోగస్పట్టాలుగా నిర్ధారించినట్లు తెలుస్తోంది. మేరకు ఉన్నతాధికారులకు నివేదిక అందించినట్లు సమాచారం.

### నిర్మాణదారులపై చర్యలు ఎలా ఉంటాయో....

బోగస్ పట్టాలుగా నిర్ధారించి ఆ సర్వే నెంబర్ రద్దు చేస్తే ఇప్పటివరకు జరిగిన నిర్మాణాలపై ఎటువంటి చర్యలు తీసుకుంటారన్నది కూడా ప్రశ్నార్ధకంగా మారింది. ఆ భూమిని అంతా రద్దు పరిచిన తక్షణం ప్రభుత్వ స్వాధీనంలోకి వెళ్తుంది. అప్పటికి నిర్మాణాలు సాగించిన వ్యక్తికి ఆ స్థలంతో ఎటువంటి సంబంధం ఉండదు. అటువంటప్పుడు ఆ ఇంటి నీ ప్రభుత్వ స్వాధీనం చేసుకుంటుందా లేదా నిర్మించిన వారికే నిజమైన పట్టా ఇచ్చి సహకరిస్తుందా అన్నదానిపై పూర్తిగా స్పష్టత రావాల్సి ఉంది. కాగా ప్లంబర్ యూనియన్ మా టున పొందిన పట్టాలని బోగస్గా నిర్ధారిస్తుండడంతో క్రయవిక్రయదారిలో ఆందోళన మొదలైంది. ఇప్పటికే ఆ సర్వే నంబర్లు క్రయ విక్రయాలు భారీగా జోరందుకున్నాయి. ఇప్పటికే కోట్లాది రూపాయలు వ్యాపారం జరిగినట్లు తెలుస్తోంది.

### మా పొట్ట కొడితే ఫలితం అలాగే ఉంటుంది... బాధిత ప్లంబర్స్

గత 15 సంవత్సరాలుగా కోర్టుకు వెళ్లి న్యాయం జరుగుతుందని భావిస్తుండగా మధ్యలోనే ఆ యూనియన్ లోని కొందరు వ్యక్తులు ఆ భూమి యజమానులతో కుమ్మక్కై తమకు దక్కకుండా ఆ భూమిని అంతా ప్లాట్లు వేసి దోచేశారన్నారు. ఇప్పుడు బోగస్ ప్లాట్లుగా ప్రభుత్వం గుర్తించిందన్నారు. అందుకే చెడపకురా చెడేవు అన్న పెద్దల సూక్తి అక్షరాల బోగస్ దారులకు సూట్ అవుతుందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిజమైన ప్లంబర్స్ కు న్యాయం జరిగేలా చూడాలని ప్లంబర్స్ కోరుతున్నారు.

## సూపర్ స్పెషాలిటీలో

# ఉద్యోగి కర్ర పెత్తనం?

▸▸ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఉద్యోగిగా చేరింది. కానీ ఉన్నతాధికారుల కనుసన్నలలో వారికి ఆమె అందించే మామూళ్ల మత్తుకు అలవాటు పడిన ఉన్నతాధికారులు ఆమె చెప్పిందే వేదంగా చేసిందే మంత్రంగా మార్చేసి ఇతర ఉద్యోగులపై తీవ్ర విమర్శలకు వారిని అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న కనీసం పట్టించుకోకుండా ఇష్టమొచ్చినట్లు వ్యవహ రిస్తున్నారు. దీంతో ఆమె తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**సాధారణ కాంట్రాక్ట్ ఉద్యోగి :** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అందరూ కాంట్రాక్టు ప్రాతిపదికన విధులు నిర్వహిస్తున్నారు. విధులలో తీవ్ర నిర్లక్ష్యం అక్కడ ప్రత్యేకమైన అర్హతగా మారింది. ఉదయం వైద్యాధికారులు వస్తే వారి కంటే ఆలస్యంగా ఆమె విధులకు హాజరవుతుంది. కానీ ఆమె వ్యవహరించే తీరు తాను ఏదో ప్రభుత్వ ఉద్యోగి అనే బిల్డప్ తో ఆసుపత్రిలో ఇస్తాను సారంగా వ్యవహరిస్తూ తోటి ఉద్యోగులను తీవ్ర అవస్థల పాలు చేస్తోంది. కనీసం ఆమె ఇతరుల లాగే తాను కూడా కాంట్రాక్ట్ ఉద్యోగిననే ఇంగిత జ్ఞానం కూడా లేకుండా వ్యవహరిస్తున్న తీరుతో అక్కడి ఉద్యోగులు ఆమె తీరుతో తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు.

**వైద్యాధికారులు అంటే లెక్కలేని తనం :** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రస్తుతం మూడు నుంచి ఐదు విభాగాలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అక్కడి వైద్యాధికారులకు నివేదికల వివరాలను ఎప్పటికప్పుడు అందించాల్సి ఉంటుంది. కానీ సంబంధిత వివరాలకు సంబంధించి నివేదికలను మరో అరగంటలో అందించమని అడిగితే మీరు ఎప్పుడు చెబితే అప్పుడు చేసేందుకు తాము సిద్ధంగా లేనట్టు ఆమె వైద్యాధికారుల పట్ల నిర్లక్ష్యంతో సమాధానం చెప్పి ఇష్టానుసారంగా వ్యవహరిస్తుందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. వైద్యాధికారులతోనే అలా వ్యవహరిస్తే తోటి ఉద్యోగులతో ఆమె వ్యవహరించే తీరు ఏ పాటి దో ఇట్టే అర్థమవుతుంది.

**దొంగ లెక్కలు రాయడంలో దిట్ట :** సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి సంబంధించి దొంగలెక్కలను సబ్మిట్ చేయడంలో తనకంటూ ఒక ప్రత్యేకతను నిలుపుకుంది. ఏకంగా వందలకు వందలు అధిక వ్యయంతో కూడిన బిల్లులను అందించి వాటిని మాయం చేస్తుందని తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఉన్నతాధికారులుగా వ్యవహరించిన తీరును తన గుప్పెట్లో పెట్టుకుని తన ఇష్టానుసారమైన వ్యవహారంతో ఆసుపత్రిని భ్రష్టు పట్టించిందని విమర్శిస్తున్నారు. ఆమెకు వత్తాసు పలుకుతూ వారు వ్యవహరించిన తీరుతో ఇతర ఉద్యోగులు కూడా తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగి కాకపోయినా తనలాగే కాంట్రాక్ట్ ఉద్యోగి అనే ఇంగిత జ్ఞానం కూడా మరిచిపోయి ఇష్టానుసారంగా వారిని దూషిస్తూ మానసిక ఆనందాన్ని పొందుతోందని విమర్శిస్తున్నారు. ఆమెకు గతంలో వ్యవహరించిన వైద్యాధికారులు వత్తాసు పలకడంతో ఆమె తీరు మరింత దిగజారిపోయిందని తీవ్రంగా విమర్శిస్తున్నారు. తగిన చర్యలు తీసుకోకపోతే మరింత అధ్వాన్నంగా ఉద్యోగుల పరిస్థితి ఉంటుందని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పట్టించుకుని తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఓటు శాతం పెరిగే విధంగా... పట్టణ ఓటర్లలో మార్పు రావాలి

### డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్

ఉరవకొండ, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల్లో గ్రామాల్లో ఓటింగ్ శాతం మెరుగ్గా ఉందని, పట్టణాల్లో ఓటర్లు తమ ఓటు వినియోగించుకోవడంలో వెనకబడి ఉండటం ఆందోళన కలిగిస్తుందని, ప్రతి ఒక్క ఓటరు తమ ఓటును సద్వినియోగం చేసుకొని పట్టణాల్లో ఓటు శాతం మరింత మెరుగు పరచాల్సిన అవసరం ఉందని డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎస్ మహబూబ్ బాషా, వివిధ పార్టీల నాయకులతో కలిసి డిప్యూటీ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. తెదేపా, జనసేన, బిజెపి, సిపిఎం, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పలు సమస్యలను డిప్యూటీ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఓటు వేయకుండా నిర్లక్ష్యం ప్రదర్శించే ఓటర్ల పట్ల ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాల్సి ఉందని తెదేపా తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. సంక్షేమ పథకాలు ఆపి వేయడం, ఉద్యోగులైతే శాఖా పరమైన చర్యలు తీసుకోవడం లాంటివి అమలు చేస్తే ఓటింగ్ శాతం మెరుగుపడే



అవకాశం ఉందని గుర్తు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈవీఎం మిషన్లపై అనుమానాలు ఉన్నాయని, బ్యాలెట్ పద్ధతిలో ఓటింగును తిరిగి పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు మాట్లాడుతూ స్థానికంగా ఆరు నెలలు నివాసం లేకుంటే అక్కడ ఓటరు జాబితా నుంచి అలాంటి ఓటర్లను తొలగించాలని సూచించారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులు, సవరణలకు ఎన్నికల కమిషన్ అవకాశం ఇచ్చిందని, ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల ఉప తహసిల్దార్ నరేష్ కుమార్, తెదేపా నాయకులు ఎం రామాంజనేయులు, పెద్దకోట్ల రాజేష్, నిమ్మల ప్రసాద్, వరప్రసాద్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏసి ఎర్రి స్వామి, సిపిఎం నాయకులు మధుసూదన్, బిజెపి నాయకులు మాలపాటి హరిప్రసాద్ చౌదరి, జనసేన నాయకులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# అట్టహాసంగా యువనేత రమేష్ జన్మదిన వేడుకలు...

## బలిజ సంఘం ఆధ్వర్యంలో భారీ కేక్ కటింగ్...

## మున్నానగర్ లో 200 మంది రక్తదానం.. మూడు వేల మందికి భోజనాలు

### రెండు అనాథాశ్రమాల్లో అన్నదానం వస్త్ర దానం..

### క్రేన్‌తో గజమాలవేసి అభిమానం చాటుకున్న పాతూరు యువత

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** రాయలసీమ బలిజ సంఘం యువజన అధ్యక్షులు, ఆర్టీసీ మాజీ గౌరవ అధ్యక్షులు తొండపునాటి రమేష్ రాయల్ జన్మదిన వేడుకలు అట్టహాసంగా జరిగాయి. బుధవారం శ్రీనివాస్ నగర్ శ్రీ బాలాజీ కళ్యాణ మండపంలో రాయలసీమ బలిజ మహా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వందలాదిమంది పాల్గొని రమేష్ కు శుభాకాంక్షలు తెలిపారు. యువజన విభాగం మహిళా విభాగం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్నా నగర్ రమేష్ స్వగృహం వద్ద నిర్వహించిన రక్తదాన శిబిరంలో 200 మందికి పైగా రక్తదానం చేయగా.. కాలనీ వాసులైన 3000 మందికి భోజన వసతి కల్పించారు. రమేష్ యూత్ ఆధ్వర్యంలో రెండు వృద్ధాశ్రమాల్లో అన్నదానం చేయడంతో



పాటు చీరలు పంపిణీ చేశారు. సాయంత్రం పవర్ ఆఫీస్ వాల్మీకి విగ్రహం వద్ద పాతూరు కు చెందిన అభిమానులు క్రేన్ ద్వారా గజమాలవేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. రమేష్ నాయకత్వం వర్ధిల్లాలంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నగర ప్రముఖులు రమేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నేడు శ్రీవారి బ్రహ్మ రథోత్సవం

›› మొదటి పేజీ తరువాయి

### శ్రీవారి బ్రహ్మ రథోత్సవానికి తెడ్లు సమర్పించిన కరణం వారి కుటుంబ సభ్యులు



ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు బ్రహ్మ రథోత్సవం (తేరు) అత్యంత వైభవంగా జరగనుంది. బ్రహ్మ రథోత్సవం ముందుకు కదిలిన ప్పుడు.. రథం గమనాన్ని నియం త్రించడానికి వాడే సన్న మొద్దులు (తెడ్లు) ను వేయడం జరుగుతుంది. ఈ తెడ్ల ను ఆనవాయి తీగా కుటాగుళ్ల కరణం వారసులైన రాయసం హరిప్రసాద్ వారి ఇంటి నుంచి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి తదుపరి తేడ్లును రథం వద్దకు తరలించారు. ఈ కార్యక్రమంలో కరణం వారి కుటుంబ సభ్యులు, పురోహి తులు నాగభూషణం శాస్త్రి, సునీల్ శాస్త్రి, తెడ్లను తయారు చేసిన శంకర, నీరు గట్లు చెన్నప్ప, నరేష్, కుల పెద్ద గారి రమేష్, పట్లోల్ల గంగన్న, శ్రీరాములు, కుల్లాయప్ప, ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

### శ్రీవారి బ్రహ్మ రథోత్సవానికి భారీ బందోబస్తు

ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు శ్రీవారి బ్రహ్మోత్సవం జరగనుంది. బ్రహ్మ రథోత్సవానికి లక్షలాది మంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకోవడం జరుగుతుంది. బ్రహ్మోత్సవం సందర్భంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి. రత్న తెలిపారు. బుధవారం స్వామివారి బ్రహ్మ రథోత్సవం, తిరు వీధులు, ఆలయ పరిసరాల్లో జిల్లా ఎస్పీ పరిశీలించడం జరిగింది. ఆపై పోలీసులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ... స్వామీ వారి రథోత్సవం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా సుమారు 700 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బందోబస్తు చర్యల్లో కదిరి డి.ఎస్.పి శివన్నారాయణ స్వామి తో పాటు 6 మంది డీఎస్పీలు, 20 మంది సీఐలు, 40 మంది ఎస్ఐలు ,సుమారు 500 మంది సివిల్ పోలీస్ సిబ్బంది, సుమారు 100 మంది స్పెషల్ పార్టీ, ఆర్మ్డ్ రిజర్వేడ్ పార్టీ, 90 మంది ఏపీఎస్పీ పార్టీలతో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ప్రత్యేక క్రైమ్ పార్టీ:** అంతే కాకుండా స్వామి వారి రథోత్సవం దృష్ట్యా కదిరి లో ఎక్కడా ఎలాంటి దొంగతనాలు జరగకుండా శ్రీ సత్య సాయి జిల్లా బోర్డర్ జిల్లాల సరిహద్దు అన్నమయ్య జిల్లా, అనంతపురం జిల్లా, కడప జిల్లా, తిరుపతి జిల్లా, కర్నూల్, నంద్యాల జిల్లాలకు చెందిన క్రైమ్ పార్టీ సిబ్బంది సుమారు 60 మంది మఫ్టీ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



**డ్రోన్, అత్యాధునిక సీసీ కెమెరాల ఏర్పాటు :** రథోత్సవం దృష్ట్యా తిరుమాడ వీధులు లోనూ, కదిరి లో రద్దీ గా ఉన్న అన్ని ప్రాంతాల్లో సుమారు 10 డ్రోన్ కెమెరాలు, అత్యాధునిక ప్రత్యేక 50 సిసి. కెమెరాల ఏర్పాటు చేసినట్లు వివరించారు..

**కంట్రోల్ రూమ్ ఏర్పాటు :** శ్రీవారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్, రెవెన్యూ, మున్సిపాలిటీ, ఎలక్ట్రికల్ మొదలగు శాఖలతో కలిసి ప్రత్యేక కంట్రోల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు..ముఖ్యంగా స్వామి వారి దర్శనార్థం వచ్చే మహిళలకు, చిన్న పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సుమారు 100 మంది మహిళా పోలీస్ సిబ్బందితో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

**తేరుపై స్వామి వారి దర్శనంకు ప్రత్యేక ఏర్పాట్లు :** బ్రహ్మ రథోత్సవం యథా స్థానానికి చేరిన తర్వాత తర్వాత గతంలో ఉన్న స్వామివారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చౌకు వైపు నుండి దేవస్థానం వారు ఏర్పాటు చేసిన క్యూ లైన్ ద్వారా తేరు వద్దకు రావలసి ఉంటుంది. స్వామీ వారి దర్శనార్థం వచ్చు భక్తులు అందరూ కూడా హిందూపురం క్రాస్ నుండి తేరు వైపుకు అనుమతి లేదు. ప్రతి ఒక్కరూ శివాలయం వైపు నుండి గాని, మార్కెట్ వైపు నుండి వచ్చి గాని స్వామీ వారి దర్శనం చేసుకోవచ్చని సూచించారు. విఐపి భక్తులకు సంబంధించిన దేవస్థానం వారు టెంపుల్ స్ట్రీట్ నందు ఏర్పాటు చేసిన క్యూలైన్ లైన్ ద్వారా తేరు వద్దకు రావలసి ఉంటుంది. స్వామీ వారి దర్శనార్థం వచ్చు విఐపి భక్తులు అందరూ కూడా హిందూపురం క్రాస్ నుండి తేరు వైపుకు అనుమతి లేదు, ప్రతి ఒక్కరూ శివాలయం వైపు నుండి గాని, రాదా హోటల్ ఎదురుగా ఉన్న ప్రవేశ మార్గం ద్వారా దేవాలయము ప్రధాన ద్వారం వద్దకు వచ్చి అక్కడి నుండి క్యూ లైన్ ద్వారా స్వామీ వారి దర్శనం చేసుకోవచ్చన్నారు.

**ట్రాఫిక్ ఆంక్షలు:** శ్రీవారి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి కదిరికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ కింద తెలిపిన విధంగా బుధవారం సాయంత్రం 4 గంటల నుండి 25 అర్ధరాత్రి వరకు కదిరి పట్టణ, పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. పట్టణంలోకి పెద్ద ఎలాంటి వాహనాలను అనుమతించమని, ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పార్కింగ్లోనే కారు ఇతర వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి. వేమారెడ్డి కూడలి, జీవిమాన్ సర్కిల్ , హిందూపురం రోడ్డులోని వ్యవసాయ పరిశోధనా క్షేత్రం ప్రాంతాల్లో వాహనాల ఉంచుకోవాలని, కాలినడక భక్తులు రావాలని సూచించారు. పోలీసులు సైతం నిర్దేశించిన ప్రాంతాల్లో పరిష్క బందోబస్తు చర్యలు ఉంటాయి. ఏ చిన్న సమస్య తలెత్తి నా వెంటనే చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో కదిరి డిఎస్పి తో పాటు వివిధ ప్రాంతాలనుంచి వచ్చిన డీఎస్పీలో సిఐలు పోలీసులు పాల్గొన్నారు.

# సజావుగా హిందీ పరీక్ష

### మండల విద్యాశాఖ అధికారి మహమ్మద్ గౌస్



**కూడేరు మేజర్ న్యూస్ :** కూడేరు మండల కేంద్రం లో ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల కేజీబీపీ పాఠశాల లో బుధవారం జరిగిన హిందీ పరీక్ష సజావుగా జరిగినట్లు మండల విద్యాధికారి మహమ్మద్ గౌస్ తెలిపారు, కూడేరు మండలంలోని రెండు పరీక్ష కేంద్రాలలో 280 మంది విద్యార్థులు హిందీ పరీక్షలుకు హాజరు కావలసి ఉండగా ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు , 278 విద్యార్థులు హాజరైనట్లు తెలిపారు, విద్యార్థులకు ఎండ వేడిమి దృశ్య త్రాగడానికి చల్లని నీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఏర్పాటు చేసినట్లు , వైద్య సిబ్బంది ని అప్రమత్తంగా ఉంచినట్లు తెలిపారు, పరీక్ష హాలలో ఎలాంటి మాస్ కాపీంగ్ జరగకుండా సీసీ కెమెరాలతో ప్రత్యేక మైన నిఘా ఉంచినట్లు తెలిపారు, కూడేరు సిఐ రాజు పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారిపై కఠినం గా వ్యవహరిస్తామని హెచ్చరించి పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు.

# ఈకేవైసీ ఉంటేనే రేషన్



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలోని రేషన్ లబ్ధిదారులకు ఈకేవైసీ ఉంటేనే రేషన్ అందజేస్తామని తాసిల్దార్ శ్రీధరమూర్తి, సీఎస్ఈటీ కంబక్క పేర్కొన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ చౌకధాన్యపు డిపో డీలర్లు, ఎం డీయూ ఆపరేటర్లతో సమీక్షించారు. ఈ నెలాఖరులోపు ప్రతి ఒక్కరికి ఈకేవైసీ తప్పక చేయించాలన్నారు. అలాగే ప్రతి డిపో వద్ద నోటీసు బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. స్టాక్ వివరాలు కచ్చితంగా లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. వీఆర్వోలు, స్టోర్ డీలర్లు, ఎండీయూ ఆపరేటర్లు సకాలంలో ఈకేవైసీ పూర్తి చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు, ఎండీయూలు తదితరులు పాల్గొ న్నారు.

# కూలీల శాతం పెంచండి



**పామిడి, మేజర్ న్యూస్ :** మండలంలో ఉపాధి హామీ పథకం కూలీల శాతంను పెంచాలని ఎంపీడీఓ తేజోత్స్న పేర్కొన్నారు. స్థాని క మండల పరిషత్ కార్యా లయంలో బుధవారం ఉపా ధి హామీ పథకం సిబ్బందితో ఆమె సమీక్షించారు. పనిప్రదేశాలలో కూలీలకు అన్ని సౌకర్యాలు ఉండాలన్నారు. వేసవి కాలం కావడంతో తగినన్ని తాగునీరు అందు బాటులో ఉంచుకోవాలన్నారు. అలాగే కూలీలకు సరిపడ పనులను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మల్లీశ్వరి, టీఏలు, ఫీల్డ్ అసిస్టెం ట్లు తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా పది పరీక్షలు



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రెండో రోజు నిర్వహించిన పదవతరగతి పబ్లిక్ పరీక్షలు బుధవారం సజావుగా జరిగాయి. రాయదుర్గం పట్టణంలో మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించారు. మొదటి రోజు నిర్వహించిన ఫస్ట్ లాంగ్వేజ్ తెలుగు పరీక్షకు 1454 మంది విద్యార్థులకు గాను 1440 మంది హాజరు కాగా, 14 మంది గైర్హాజరు అయిననట్లు విద్యాశాఖ అధికారులు వెల్లడించారు. రెండో రోజున సెకెండ్ లాంగ్వేజ్ హిందీ పరీక్షకు 1448 మంది విద్యార్థులకు గాను 1427 మంది హాజరు కాగా 19 మంది గైర్హాజరు అయినట్లు అధికారులు తెలిపారు. మొదటి రోజు ఓపెన్ స్కూల్ పరీక్షా కేంద్రానికి చేరాల్సిన పరీక్షా పత్రాల బండిల్ మాయం కావడం తో జిల్లా ఉన్నతాధికారులు సీరియస్ కావడం, అందుకు కారకులైన డీఓ , సీఎస్ లను సస్పెండ్ చేశారు. దీంతో అప్రమత్తమైన విద్యాశాఖ అధికారులు రెండో రోజు నిర్వహించిన పరీక్ష ను పకడ్బందీగా నిర్వహించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## ఆటోలు ఓవర్ లోడ్‌లో వెళితే కఠిన చర్యలు : సీఐ వెంకటరమణ



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** ఆటో డ్రైవర్లు తమ వాహనాలకు తగ్గట్టుగా లోడును వేసుకోవాలనిలా కాకుండా అధికలోడు వేసుకుంటే వారిపై కఠిన చర్యలు చేపడతామని రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ ఆటో డ్రైవర్లకు సూచించారు. స్థానిక మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణ నందు బుధవారం ఆటో డ్రైవర్లతో సీఐ వెంకటరమణ ఎస్సై నాగ మధు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటరమణ ఎస్సై నాగ మధు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు ప్రతి ఒక్కరికి లైసెన్స్ ఉండేలా త్వరలోనే లైసెన్స్ మేళాను ఏర్పాటు చేస్తామని అన్నారు. ప్యాసింజర్లు కూడా తమ వాహనాలకు తగ్గట్టుగా పరిమితికి తగ్గట్టుగా ఎక్కించుకోవాలన్నారు. అలాకాకుండా ఆటోలలో అధికంగా జనాభాను ఎక్కించుకొని చాలాచోట్ల యాక్సిడెంట్లకు గురి అవుతున్నారు. ఆటోలో కూడా అతివేగం వెళ్లకుండా ప్రయాణికులను తమ గమ్యస్థానాలకు సురక్షితముగా చేర్చే బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందన్నారు. ఆటో డ్రైవర్ల అంటేనే బాధ్యతగా నమ్మకంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐలు శంకర్ రెడ్డి, ఈశ్వరయ్య, సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలు విజయవంతం...

**- సంతోషం వ్యక్తం చేసిన యాడికి పట్టణ ప్రజలు**

**- జెసికి ఘన సన్మానం**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** యాడికి పట్టణంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు జెసి ఫ్యామిలీ ఆధ్వర్యంలో విజయవంతంగా ముగిసినందుకు యాడికి పట్టణ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తాడిపత్రి పట్టణంలోని నివాసంలో మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. జరిగిన బ్రహ్మోత్సవాల లో విజయవంతమైన అంశాలను ఆయనతో పంచుకున్నారు. అనంతరం ఆయనకు స్వామివారి చిత్రపటం బహుకరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ వచ్చే సంవత్సరం బ్రహ్మోత్సవాలు మరింత ఘనంగా నిర్వహిద్దామని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో వేలూరు రంగయ్య, రుద్రమ నాయుడు, సుబ్రహ్మణ్యం, బంగారు బాలరాజు, రాజశేఖర్, ఆదినారాయణ, తాంద్ర విక్రమ్, గండికోట లక్ష్మణ్, మరియు యాడికి పట్టణ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతలో రతన్‌టాటా ఇన్నోవేషన్ సెంటర్ ఏర్పాటు

▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి, సర్వే ఏడి, తహసిల్దార్ లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, జేఎన్టీయూ వైస్ ఛాన్సర్ హెచ్.సుదర్శన్ రావు, సెంట్రల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ ప్రొ.కోరి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, సర్వే ఏడి రూప్ల నాయక్, తహసిల్దార్ హరికుమార్, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## కాలువపల్లిలో ఘనంగా ముగిసిన శ్రీ పెద్దమ్మ తల్లి ఊరిదేవర



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కాలువపల్లి గ్రామంలో బుధవారం ఘనంగా శ్రీ పెద్దమ్మతల్లి ఊరిదేవర ముగిసింది ఊరిదేవర సందర్భంగా గ్రామ దేవత శ్రీ పెద్దమ్మ తల్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి 11:45 గంటలకు అమ్మవారికి దున్నపోతును బలి ఇచ్చారు బుధవారం తెల్లవారుజామున భక్తులు, గ్రామ ప్రజలు పొట్టేలను పెద్దమ్మ తల్లికి బలి ఇచ్చి కోర్కెలు తీర్చుకున్నారు. వచ్చిన బంధువులు, భక్తులతో గ్రామ ప్రజలతో గ్రామం కిటకిటలాడింది. అలాగే గ్రామంలో వెలసిన దుకాణాలలో భక్తులు మహిళలు వస్తువుల కొనడంతో గ్రామం రద్దీగా మారింది ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ఎస్సై శివ, ఏఎస్ఐ రాందాస్ పోలీస్ సిబ్బందితో గట్టు బందోబస్తు ఏర్పాటు చేశారు.

### శింగనమల మండలంలో ప్రైవేట్ స్కూల్స్

# యాజమాన్యాల బరితెగింపు..!

**ప్రైవేట్ పాఠశాలలో సౌకర్యాలు నిల్ ... ఫీజులు మాత్రం ఫుల్..!**

**ప్రైవేట్ పాఠశాలల వైపు కన్నెత్తి చూడని విద్యాశాఖ అధికారులు...!**



**శింగనమల, మేజర్ న్యూస్ :** ప్రైవేట్ పాఠశాలలు విద్యను వ్యాపారంగా మార్చాయి. ఫీజులు, డొనేషన్లు, పాఠ్యపుస్తకాలు, డ్రెస్సులు అంటూ యథేచ్ఛగా వేలకు వేలు,లక్షలాది రూపాయలు వసూలు చేస్తున్నాయి. ఫీజుల నియంత్రణ పాటించాలని, అధిక ఫీజులు వసూలు చేస్తే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం హెచ్చరిస్తున్నా పట్టించుకోవడంలేదు. ఇదేమి అని ఎవరైనా విద్యార్థుల తల్లిదండ్రులు అడిగితే అధికారులకు తాము వేలకు వేలు సమర్పించుకుంటున్నామని విమర్శలు చేస్తున్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం పాఠశాలల్లో పాఠ్యపుస్తకాలను విక్రయించొద్దని నిబంధనలున్నా అనేక పాఠశాలల్లో ప్రత్యేకంగా వాటిని అమ్ముతున్నారు. ప్యాకేజీల రూపంలో ఎల్‌కేజీ నుంచి యూకేజీ వరకు రూ.7వేలు, ఆ పై తరగతులకు రూ. 10 వేలపైనే ముక్కుపిండి దండుకుంటున్నారు. శింగనమల మండలంలో ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాల బరితెగింపునకు దిగుతున్నాయి.ఫీజులు చెల్లించలేదని ఫీజుల కోసం క్లాసురూంలో విద్యార్థులను అందరి ముందు నిలబెడుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. మరికొన్ని పాఠశాలలో ఎకంగా విద్యార్థులను ఇంటికి పంపించడం జరుగుతోంది.ఇంత తతంగం జరుగుతున్న ప్రైవేట్ పాఠశాలల వైపు విద్యాశాఖ అధికారులు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు బలంగా విన్పిస్తున్నాయి. ప్రైవేట్ స్కూల్స్ లలో కనీసం తాగడానికి మంచినీరు కానీ,పాస్ పోసుకోవడానికి బాత్రుంలు కానీ లేని వైనం వుంది. కనీసం చిన్నారులు కాసేపు ఆడుకోవాలంటే ఆటస్థలం కూడా కరువనే చెప్పవచ్చు.



మరీ మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవడంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారో అని విమర్శలున్నాయి. తమ పాఠశాలల జోలికి రాకుండా వారి వాటాలు వారికి సమర్పించామంటూ విమర్శలూ చేస్తున్నారు. అనుభవజ్ఞులైన స్టాఫ్ కూడా కరువే,టెన్త్ లేదా ఇంటర్ మహా అంటే డిగ్రీ వారిచే పాఠశాలలు రన్ చేస్తున్నారు. పిల్లలు కూర్చునేందుకు బల్లలు కూడా కరువే మరీ.. ఇలాంటి తరుణంలో జిల్లా అధికారులైన స్పందించి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులు వేడుకుంటున్నారు.

**విద్యార్థులను ఫీజుల నెపంతో ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవు : ఎంఈఓ నరసింహారాజు**

శింగనమల మండలంలోని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా ప్రవర్థించి విద్యార్థులను ఫీజుల నెపంతో ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని శింగనమల మండల ఎంఈఓ నరసింహారాజు తెలియజేశారు. ఫీజులు కట్టలేదని విద్యార్థులను క్లాసురూంలో నిలిపినా ఇంటికి పంపించినా ఆ పాఠశాలలపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

### డ్రైనేజీ కాలువలో చెత్త నిండిపోయింది...

## డ్రైనేజీ నీళ్లు ఎలా పోవాలి

**పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు**

**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో ఎక్కడ చూసినా మురికి నీరుతో చెత్తాచెదారంతో దుర్గంధంతో నిండిపోయి డ్రైనేజీ కాల్వలు నుండి పుట్టుకొని వస్తున్న దోమలు, జ్వరంతో ప్రజలు అల్లాడి పోతున్నామని ఆ కాలనీ వాసులు ఆవేదన వ్యక్తపరిచారు. కొన్ని రోజులుగా ఈ డ్రైనేజీ కాలువలో ఎక్కడ చూసినా దుర్గంధంతో నిండిపోయి ఉన్నాయి. మాల్యం కు వెళ్లే దారిలో ఉన్న వన్నయి జిన్న దగ్గర నుండి కప్ప గుంతల చివరి వరకు ఈ డ్రైనేజీ కాలువలు చెత్త చెదారంతో మురికి నిండిపోయి దుర్గాధంతో కంటితో చూడడానికి అసహ్యంగా నిండి పోయి ఉన్నాయి. వీటిని చూస్తు చూడనట్ల అధికారులు వెళుతున్నారని అక్కడున్న ప్రజలు తెలిపారు. ఆ దుర్గంధంతో ప్రజలందరూ దోమలతో అల్లాడిపోతున్నారు. అందు లో నుంచి పుట్టుకుని



వస్తున్న దోమల నుండి విష జ్వరాలు కూడా వస్తున్నాయని అక్కడున్న ప్రజలు తెలుపుతున్నారు. పగలే వీధిలైట్లు వెలుగుతున్న పట్టించుకునే నాధుడే లేదు అస్తవ్యస్తంగా పంచాయతీ తయారైంది ఒక స్కూల్లో మాస్టారు సరిగా లేకపోతే ఆ స్కూల్ ఎలా చెడిపోతుందో ఒక ఇంట్లో తండ్రి సరిగ్గా లేకపోతే ఆ కుటుంబం ఎలా చెడిపోతుందో పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నిర్లక్ష్యంగా ఉంటే ఇలాగే ఉంటుందని పలువురు బహిరంగంగానే చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ కాలువలను శుభ్రం చేయించి ఆరోగ్యాన్ని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## రాత్రి.. పగలు నూతన రథం తయారు

**విగ్రహాలు, కళాఖండాలు చెక్కుతున్న ఆచార్యులు**

**దాతలు ముందుకు రావాలి : గ్రామ పెద్దలు**

**కూడేరు మేజర్ న్యూస్:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కూడేరు జోడు లింగాల పుట్టు శిలల శ్రీ సంగమేశ్వర స్వామి దేవస్థానము నందు శిథిలావస్థకు చేరుకున్న రథం నూతన రథాన్ని తయారు చేపిస్తున్న విషయం పాఠకులకు తెలిసిందే.

ఈ నూతన రథం తయారీలో శిల్పకళాకారులైన ఆచార్యులు రాజశేఖర్ ఆచార్య, శరణ ఆచార్య, తిప్పయ్య ఆచార్య, భాష ఆచార్య, మొదలగు ఆచార్యులవారు నూతన రథం తయారీలో రాత్రి పగలు అనే తేడా లేకుండా అకుంఠిత దీక్షతో రథం నిర్మాణం వేగవంతం చేస్తున్నారు. అదే క్రమంలో నూతన రథం నిర్మాణం కోసం శ్రీ సంగమేశ్వర స్వామి భక్తులు అధిక సంఖ్యలో విరాళాలు అందజేస్తుండడం గమనార్హం. ఈ నూతన రతాన్ని వచ్చే బ్రహ్మోత్సవాల నాటికి పూర్తి చేయించాలన్న సంకల్పం గ్రామ పెద్దలలో ఉండటంతో రథం నిర్మాణం వేగం పుంజుకుంది. మరి కొందరు దాతలు ముందుకొచ్చి విరాళాలు అందజేయవలసిందిగా గ్రామ పెద్దలు కోరుతున్నారు.



స్వామివారి బ్రహ్మోత్సవాలు సుమారు 15 రోజులలో మొదలు కాబోతున్న నేపథ్యంలో అంతకంటే ముందుగా నూతన రథంను పనులు పూర్తి చేసి గ్రామ పెద్దలకు, దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కు అప్ప చెప్పేందుకు కళాకారులైన ఆచార్యులు వారు పూర్తి స్థాయిలో దృష్టి సారించినట్లు తెలిసింది. ప్రస్తుతం నింబగల్లుకు చెందిన కోకా వరప్రసాద్ అనే శివ భక్తుడు నూతన రథంకు అవసరమైన కలపను అందించడం జరిగింది. అదే క్రమంలో అనేక మంది శివ భక్తులు గ్రామ పెద్దలకు లక్ష రూపాయలతో కొందరు,రూ. 50116/- లతో కొందరు, 25,000/- వేల రూపాయలు చొప్పున మరికొందరు,10,000/- 5000/- రూపాయల చొప్పున శివ భక్తులు విరాళాలు అందజేయడం జరిగింది. అయితే ఈ నూతన రథం పూర్తి చేయాలంటే మరికొందరు శివ భక్తులు విరాళాలు అందజేయవలసిందిగా కోరుతున్నారు గ్రామ పెద్దలు.

## రేషన్ కార్డుకు ఈకెవైసి విధానం వాయిదా వేయాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :**రేషన్ కార్డులోని కుటుంబ సభ్యులతో ఈకెవైసి చేసే విధానం కొన్ని రోజులు వాయిదా వేయాలని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో టిడిపి కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో టిడిపి కూటమి ప్రభుత్వం రేషన్ కార్డు ఈకెవైసి నిర్వహిస్తోందన్నారు. రేషన్‌షాపుల వద్ద కుటుంబ సభ్యులంతా క్యూలైన్‌లో నిలబడి ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ క్రమంలో ఈకెవైసి మార్చి 20వ తేదిలోగా చేసుకోవాలంటూ ప్రభుత్వం గడువు విధించడంతో రేషన్‌కార్డు దారుల్లో ఆందోళన నెలకొందన్నారు. పరీక్షల నేపథ్యంలో తమ పిల్లలు ఇతర ప్రాంతాల్లో కళాశాలలు, పాఠశాలల్లో ఉండి చదువుతున్న నేపథ్యంలో గడువులోగా ఈకెవైసి చేయించుకోవడానికి ఎలాంటి ఆస్కారం లేదన్నారు. పరీక్షలన్ని పూర్తయ్యే దశకు వచ్చాయని, కావున ప్రభుత్వం గమనించి రేషన్ కార్డుకు ఈకెవైసి ప్రక్రియ కొన్ని రోజులు వాయిదా వేయాలని, లేని పక్షంలో గడువు ఎక్కువ రోజులు పెంచాలని కోరారు.

## రెండవ రోజు కొనసాగిన సైబర్ నేరాలపై వర్క్ షాప్



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాలతో రెండవ రోజు కొనసాగిన "సైబర్ %a% ఇతర నేరాలలో టెక్నికల్ ఇన్వెస్టిగేషన్ " పై వర్క్ షాప్ నిర్వహించారు. సైబర్ నేరాల దర్యాప్తులో పాటించాల్సిన మెళకువలపై హైదరాబాద్ నుండీ వచ్చిన సైబర్ ఎక్స్పర్ట్ రామాంజినేయులచే అవగాహన కల్పించారు. సైబర్ నేరాల కేసుల ఛేదనలో ప్రతీ అంశాన్ని కీలకంగా తీసుకోవాలని... సాంకేతిక నైపుణ్యం అనేది నిరంతర ప్రక్రియ ద్వారా లభిస్తుందని సూచించారు. ఈ వర్క్ షాపులో పలువురు డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు, సైబర్ విభాగం సిబ్బంది, పాల్గొన్నారు.

## లేపాక్షిలో గ్రీవెన్స్..



లేపాక్షి మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ పిలుపుమేరకు లేపాక్షి మండలంలో అధికారులు గ్రీవెన్స్ నిర్వహించారు. గ్రీవెన్స్ లో కోడి పల్లి గ్రామ పంచాయతీ లో డ్రైనేజీ సమస్య, అలాగే కొడిపల్లి బీసీ కాలనీ జల జీవన్ పైప్ లైన్ లో తవ్వకాల్లో గుంతల రోడ్లు పూడ్చివేయడం, వేసవి కాలం నీటి సమస్య గురించి, కొత్తపల్లి, నాగేపల్లి బీటీ రోడ్డు తదితర సమస్యలు అధికారులకు తెలియజేయడం జరిగింది.

## ఎమ్మెల్యే కార్యాలయంలో ఫిర్యాదుల స్వీకరణకు స్పందన



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్: హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ ఆదేశాల మేరకు స్థానిక చౌడేశ్వరి కాలనీలో ఎమ్మెల్యే కార్యాలయం నందు బుధవారం గ్రీవెన్స్ డే (ఫిర్యాదుల స్వీకరణ) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను, వినతులను మున్సిపల్ చైర్ పర్సన్ డిఈ రమేష్ కుమార్, మునిసిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అన్ని శాఖల అధికారులతో పాటు విద్యుత్ శాఖ అధికారులు హాజరయ్యారు. మునిసిపల్ చైర్మన్ మాట్లాడుతూ ప్రజలు త్రాగునీరు, మురికి కాలువలు, రోడ్లు, లైటింగ్ పెన్షన్లు ఇళ్ల స్థలాలు వంటివి అనేక ఇతర సమస్యల గురించి 43 అర్జీల అందించారని, వివిధ అసోసియేషన్ల వారు తమ సమస్యలను కూడా తెలియజేయడం జరిగిందన్నారు. త్వరలోనే వాటిని ప్రాధాన్యపరంగా పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి కౌన్సిలర్లు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వ సహాయం అందించాలి : కుందూ శ్రీనివాసుల రెడ్డి



పుట్లూరు,మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో 2024 రబీ సీజన్లో పుట్లూరు, ఎల్లనూరు, బుక్కరాయసముద్రం మండలాలలో ఎక్కువగా పప్పు శనగ పంట వేశారు. అప్పుడున్న వాతావరణం దృష్ట్యా పంట పూర్తి అయ్యే సమయంలో వర్షం పడడం వలన శనగ పంట పులుసు పోయి,శనగలు ఎకరాకు రెండు,మూడు క్వింటాలు వచ్చాయి.రైతులకు పంట పెట్టుబడి ఖర్చులు కూడా రాలేదు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలంలో ఉన్న వ్యవసాయ అధికారులు రైతు వేసిన పంటలకు ఎంత వరకు నష్టం వచ్చిందో అంచనా వేశారు. రైతులకు బీమా సౌకర్యం కల్పించాలని, ఈ క్రాఫ్ బుకింగ్ చేసిన చేయక పోయిన బీమా సౌకర్యం రైతులకు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వంని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నార్పల మండల మాజీ అధ్యక్షుడు కమ్మరి కాశీ విశ్వనాథ్,ఎస్సీ మోర్చా మాజీ మండల అధ్యక్షుడు అయ్యప్ప, ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య,బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బత్తలపల్లి శాఖా గ్రంథాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కార్యదర్శి



బత్తలపల్లి మేజర్ న్యూస్ : బత్తలపల్లి శాఖా గ్రంథాలయాన్ని కార్యదర్శి రమ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రంథాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. గ్రంథాలయ పన్ను వసూలును వేగవంతం చేయాలని గ్రంథాలయ అధికారి బి. రాజేశ్వరికి సూచించారు. గ్రంథాలయ నిర్వహణ పట్ల కార్యదర్శి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని, కొత్త పుస్తకాలు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు.ఈసందర్భంగాగ్రంథాలయ అధికారి బి. రాజేశ్వరి మాట్లాడుతూ, కార్యదర్శి సూచనలను తప్పకుండా పాటిస్తామని, గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.

## గజ వాహనంపై శ్రీవారు



కదిరి, మేజర్ న్యూస్ : శ్రీమత్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా బుధవారం రాత్రి శ్రీవారు గజవాహనంపై (ఐరావతం) భక్తులకు దర్శనమిచ్చారు. తిరుమాడ వీధుల్లో విద్యుత్ దీప కాంతుల మధ్య గజవాహనంపై స్వామివారి విహరిస్తుండగా అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి, యాగశాలలో నిత్య కైంకర్యాలు పూర్తి చేసిన అనంతరం మంట పోత్సవానికి శ్రీవారిని తీసుకొచ్చారు. ఆచార్య రిత్వికులు మంత్రోచ్చారణల శ్రీవారి గజ వాహన ఉత్సవం నిర్వహిం చారు. ఈ



కార్యక్రమానికి దివంగత పబ్బీ శెట్టి వెంకట చిన్నమ్మ, విశాలాక్షమ్మ కుటుంబ సభ్యులు నరిసేపల్లి మురళీధర్, వనజ కుమారి, పబ్బిశెట్టి వెంకటరామయ్య, లక్ష్మీనరసప్ప శెట్టి, రంగనాయకులు అండ్ బ్రదర్ ఉభయ దారులుగా వ్యవహరించారు. బ్రహ్మ రథోత్సవం గురువారం జరగనుండగా కదిరి పట్టణం వేల సంఖ్యలో భక్తులు చేరుకోవడం జరిగింది. దీంతో తిరుమాడ వీధులన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి. . ఈ సందర్భంగా నే దేవతామూర్తుల రూపాల్లో హరికథ బుర్రకథ శాసన చిన్నమ్మ కథలు వినిపించారు. కార్యక్రమంలో ఆలయ ఉప కమిషనర్ వెండి దండి శ్రీనివాసరెడ్డి, అధికారులు పాల్గొన్నారు. గజ వాహన ఉత్సవం సందర్భంగా కదిరి డీఎస్పీ శివన్నారాయణ స్వామి , పోలీసులతో బందోబస్తు చర్యలు చేపట్టారు.

## పంచాయతీలోని సమస్యల పరిష్కరిస్తాం..

### – పంచాయతీ కార్యదర్శి లీలారాణి



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల పంచాయతీలోని ప్రజా సమస్యల పరిష్కరిస్తున్నామని శింగనమల పంచాయతీ కార్యదర్శి లీలారాణి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆమె మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ ప్రభుత్వంకు, ప్రజలకు మధ్య వారధిగా వుంటూ ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ నేటి దినపత్రిక సూర్యలో వచ్చిన వార్తలను చూసి తాము శింగనమల పంచాయాతీలోని గోవిందరాయునిపేట గ్రామంను సందర్శించామని తెలియజేశారు. గోవిందరాయునిపేట గ్రామంలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. గ్రామంలోని తాగునీటి సమస్య పరిష్కరించామని,అదేవిధంగా ట్యాంకును శుభ్రపరచి ట్యాంకుకు రంగులు కూడా వేస్తున్నట్లు తెలియజేశారు.చిన్న ట్యాంకుకు కూడా నీటి సరఫరా అందిస్తామని తెలియజేశారు. రహదారి సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలియజేశారు. గ్రామంలోని సైడ్ కాలువలను శుభ్రం చేసినట్లు తెలియజేశారు.

## 22 నుండి కేజీబీవీల్లో ప్రవేశాల కోసం ఆన్‌లైన్ దరఖాస్తులు స్వీకరణ..

### – సమగ్ర శిక్షా ఏపీసి శైలజ




అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాలోని 31 కేజీబీవీల్లో 2025 - 26 విద్యా సంవత్సరానికి గానూ 6, 11 తరగతుల్లో ప్రవేశాల కోసం, 7, 8, 9, 10, 12 తరగతుల్లో మిగిలిన సీట్ల భర్తీ కోసం బాలికల నుండి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు సమగ్ర శిక్షా అనంతపురం ఏపీసి శైలజ తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తులు మార్చి 22 నుండి ఏప్రిల్ 11 వరకు అందుబాటులో ఉంటాయని అన్నారు. అనాథలు, బడి బయట పిల్లలు, డ్రాపౌట్స్ ( బడి మానేసిన వారు) పేద, ఎస్.సి, ఎస్.టి, బిసి, మైనారిటీ, బి.పి. ఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆన్లైన్ ద్వారా వచ్చిన దరఖాస్తులు మాత్రమే అడ్మిషన్ కొరకు పరిగణింపబడతాయని తెలిపారు. ఈ దరఖాస్తు ను వెబ్ సైట్ ద్వారా పొందగలరు. ఎంపికైన విద్యార్థులకు ఫోన్ మెసేజ్ ద్వారా సమాచారం అందుతుందని తెలిపారు. సంబంధిత పాఠశాల నోటిఫికేషన్ బోర్డులో నేరుగా చూడవచ్చు. ఏవైనా సమస్యలు, సందేహాలకు 70751 59996, 70750 39990 నంబర్లు సంప్రదించాలని కోరారు.

## ఆస్పత్రిని పరిశీలించిన బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక 30 పడకల ఆసుపత్రిని బుధవారం బీజేపీ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంశీకృష్ణ పరిశీలించి, సూపర్డెంట్ డాక్టర్ విజయ బాబుతో పాటు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సురేష్ గోపి ని ఇక్కడ పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లి మౌలిక సదుపాయాల సమస్యలను పరిష్కరిస్తానని తెలిపారు. అనంతరం ఆసుపత్రి పరిశుభ్రత విభాగం వారిని దుశ్యా లవలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కేశవ రెడ్డి, బీజేపీ మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సమీవుల్లా, కదిరి పట్టణాధ్యక్షుడు పిట్ల రామకృష్ణ, మాజీ బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి నరేష్, మాజీ బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్, బిజెపి ధార్మిక సెల్ బాలాజీ, జానకి రామ్, సోమ శేఖర, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జయ, వినోద్, భార్గవ్, నవీన్, బిజెపి కార్య కర్తలు ఆనంద్, రమేష్, శీనా, వెంకట చలపతి, గంగాధర్, లక్ష్మి నారాయణ, చిన్న రాము, వంశీ, కుమార్ శివన్న, మహేష్, బొంతల పల్లి లక్ష్మి నారాయణ,రామచంద్ర, ఓబులేష్, రమణ, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటాం.. అధైర్య పడవద్దు..!

### – టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్



పామిడి, మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటామని అధైర్య పడవద్దని గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు, టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. పట్టణంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బుధవారం సాయంత్రం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పామిడమ్మ దేవాలయం వద్ద టీడీపీ యువనాయకులు పిక్కిలి రంగనాయకులు ఆపరేషన్ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటుండడంతో అతన్ని పరామర్శించారు. ఎన్డీయే కూటమి కార్యకర్తలకు అన్ని విధాలుగా ఆదుకుం టామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్పీరా, ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, విభిన్న ప్రతిభావం తుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, నాయకులు హమాలీగోపాల్, వెంకటరమణ పాల్గొన్నారు.

## సొసైటీ స్థలంలోని ఆక్రమణలు తొలగిస్తాం

### – పిసిఎస్ సబ్ డివిజనల్ అధికారి వన్నూరు స్వామి



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశాల మేరకు స్థానిక సొసైటీ స్థలంలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిర్మించు కున్న తాత్కాలిక, శాశ్వత కట్టడాలు తొలగిం చడం జరుగుతుందని పిసిఎస్ సబ్ డివిజనల్ అధికారి, సొసైటీ ప్రత్యేక అధికారి పొన్నూరు స్వామి తెలిపారు. స్థానిక సొసైటీ స్థలంలో అక్రమంగా పర్మినెంట్ షెడ్డు నిర్మించినట్లు ఫిర్యాదులు రాగా బుధవారం వాటిని పరిశీలించి అధికారుల సమక్షంలో తొలగించడం జరిగిందన్నారు. అలాగే సొసైటీ స్థలం లో ఎటువంటి అనుమతులు లేకుం డా దుకాణాలు ఏర్పాటు చేసుకున్న 18 మందికి నోటీసులు అందివ్వడం జరిగిందన్నారు. గతంలో సొసైటీ స్థలాన్ని సర్వే చేయించగా సుమారు 10 సెంట్లు స్థలాన్ని కొందరు. ఆక్రమించు కున్నట్లు గుర్తించడం జరిగిందని తెలిపారు. ఈ విషయం కోర్టులో కేసులునడుస్తున్నా యన్నారు. భవిష్యత్తు లో సొసైటీ స్థలాన్ని ఆక్రమించు కోకుండా తగు చర్యలు చేపడుతున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, సీఈవో శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీ మంజుల తదితరులు పాల్గొన్నారు. ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా సొసైటీ స్థలంలో షెడ్డు నిర్మించారంటూ అధికారులు హుటాహుటిన షెడ్యూల్ తొలగించడంతో వేలాది రూపాయలు నష్టపోయినట్లు బాధితులు వాపోయారు.

## సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తాం

### – ఎంపీడీఓ గంగావతి



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండలంలోని బండ్లపల్లి పప్పూరు, బండ్లపల్లి గ్రామాలను బుధవారం ఎంపీడీఓ గంగావతి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జనార్ధన్ లు తనిఖీ చేశారు. బండ్లపల్లి గ్రామంలో జెడ్పీహెచ్ పాఠశాలలో నీటి సమస్యను గుర్తించి కార్యదర్శి వెంకటరమణ తో కలిసి పాఠశాలకు వెళ్లి పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో ఎంపీడీఓ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మాట్లాడుతూ ప్రస్తుతం తాత్కాలికంగా పైప్ లైన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు నీటి ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేస్తామని వేసవి సెలవుల అనంతరం కూడా సమస్య ఉంటే నూతన బోరు వేస్తామని తెలిపారు. అనంతరం పప్పూరు గ్రామంలోని ఎస్సీ కాలనీలో గత కొన్ని రోజులుగా డ్రైనేజ్ సమస్యతో డ్రైనేజ్ నీరు రోడ్లపైకి వస్తూ తీవ్ర ఇబ్బందికరంగా మారిందని పప్పూరు ఎస్సీ కాలనీ వాసులు ఎంపీడీవో గంగావతి దృష్టికి తీసుకురావడంతో ఎంపీడీఓ,ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీర్, కార్యదర్శి గోపాల్ రెడ్డితో కలిసి పప్పూరు ఎస్సీ కాలనీ సందర్శించి సమస్యాత్మకంగా ఉన్న డ్రైనేజీ కాలువను పరిశీలించారు. కాలనీ వాసులతో మాట్లాడుతూ ఎస్సీ కాలనీ లో డ్రైనేజీ సమస్య సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు.

## మండల పీఆర్ ఇంచార్జ్ ఇంజనీర్‌గా రమణయ్య



నార్పల,మేజర్ న్యూస్ : నార్పల మండల పీఆర్ ఇంచార్జ్ ఇంజనీర్ గా రమణయ్య బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నార్పల మండలానికి రెగ్యులర్ పీఆర్ ఇంజనీర్ లేకపోవడంతో కూడేరు మండల రెగ్యులర్ ఇంజనీర్ గా విధులు నిర్వహించే రమణయ్య ను నార్పల పీఆర్ ఇంజనీర్ గా అదనపు బాధ్యతలు ఇచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పిఆర్ ఇంజనీర్ రమణయ్య మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు అధికారులు అందరి సహకారంతో మండలంలో ఉన్నటువంటి పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేస్తామని తెలిపారు.

## నవచేతన కార్యక్రమంపై అంగనవాడిలకు శిక్షణ

రామగిరి మేజర్ న్యూస్ : నవచేతన ఆదర్శిల కార్యక్రమం పై అంగనవాడి కార్యకర్తలకు మూడు రోజులపాటు అవగాహన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాభవాని పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని మండలంలోని కుంటిమద్ది పంచాయతీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంగన్వాడీ కార్యకర్తలకు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యంగా ఆరు సంవత్సరాల లోపు పిల్లలు ఎదుగుదల పైన తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి, పౌష్టికాహార ప్రాముఖ్యత గూర్చి అవగాహన కల్పిస్తారు. ఈ అవగాహన శిక్షణా కార్యక్రమాలు నేటి నుండి 22వ తేదీ వరకు మూడు రోజులపాటు జరుగుతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాభవాని తెలియజేశారు.

## రొద్దం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

రొద్దం, మేజర్ న్యూస్ : స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఫైరోజా బేగం బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుతగా హాజరు పట్టికను పరిశీలించి ఓపిగది, లేబర్ గది, ల్యాబ్ మరియు ఫార్మసీ గదిని అందులో ఉన్న ఐఎల్ఆర్, ఫ్రిజ్ లను పరిశీలిం చారు. కాన్పుల రిజిస్టర్లు, జాతీయ కార్యక్రమాల గురించి ఆరా తీశారు. ఎండలు ఎక్కువగా ఉన్నందువలన అక్కడున్న రోగులతో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. నిలిచిపోయిన నిర్మాణ దశలో ఉన్న బునాది పనుల గురించి డాక్టర్ సోమశేఖర్ తో వివరాలను తెలుసుకు న్నారు. అనంతరం పెద్దమంతూరు పిహెచ్సిని ఆకస్మికంగా సందర్శించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి సూచనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఎంపిహెచ్ ఈఓ సుదర్శన్ బాబు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఏలుకుంట్లలో బిజెపికి పలువురు చేరిక

### – ఆహ్వానించిన మంత్రి కార్యాల ఇన్చార్జ్ హరీష్ బాబు

ధర్మవరం మేజర్ న్యూస్: ధర్మవరం రూరల్ మండలం ఏలుకుంట్ల పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ తిరువీధుల లక్ష్మీనారాయణ గారు, మాజీ ఎంపీటీసీ బాలప్ప గారు, మరియు వారి అనుచర వర్గంతో కలిసి భారతీయ జనతా పార్టీ (బీజేపీ)లో చేరారు. వీరికి మంత్రి నియోజకవర్గం ఇంచార్జ్ హరీశ్ బాబు మరియు రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా ధర్మవరం నియోజకవర్గంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గారు నిరంతర అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఈ అభివృద్ధిని చూస్తూ, అందులో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో లక్ష్మీనారాయణ గారు, మాజీ ఎంపీటీసీ బాలప్ప గారు, మరియు వారి అనుచర వర్గంతో కలసి బీజేపీలో చేరారు అని పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల మన్ననలు పొందుతున్నాయి, అలాగే రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉంది, ప్రజల కోసం పాటుపడే ప్రతి ఒక్కరికి బీజేపీలో గౌరవస్థానం ఉంటుంది" అని అన్నారు. మరియు రానున్న రోజుల్లో మరింత మంది



బీజేపీలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని కూడా హరీష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, ,శ్యాం రావు, డోలా రాజారెడ్డి, ఏకిల లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, పోతుకుంట రాజు, చిన్న లింగమయ్య, నబిరసూల్,రాజశేఖరరెడ్డి, నారప్ప, రాధమ్మ, మహాలక్ష్మి, పోతుకుంట శీనా, గొట్లూరు అనిల్, నేలకోట తండా చిరంజీవి, దర్శనముల ధనుంజయ్ మల్లా కాలువ నాగరాజు పోతుల నాగేపల్లి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆర్ఎస్పి ఆవిర్భావ దినోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణ ఆర్ఎస్పీ కార్యాలయంలో రెవల్యూషన్ సోషలిస్ట్ పార్టీ 25వ ఆవిర్భావ దినోత్సవం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆర్ఎస్పి ఉమ్మడి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1940లో పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ప్రజలు, కార్మికులు, కర్షకులు, నిరుద్యోగ సమస్యలపై అనేక ఉద్యమాలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్పీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సీఎంను కలిసిన వైసీపీ నాయకులు



సోమందేపల్లి, మేజర్ న్యూస్ : రాష్ట్ర మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాద పూర్వకంగా మండల వైసిపి నాయకులు కలవ డం జరిగింది. బుధవారం తాడేపల్లిలోని మాజీ ముఖ్యమంత్రి, ప్రియతమ నాయకుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వీ ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో జగనన్న మర్యాదపూర్వకంగా కలిసి మండల వైసీపీ పార్టీ బలోపేతం వివిధ సమస్యల పైన ఆయనతో చర్చించడం జరిగిందని తెలిసింది. ఈ సందర్భంగా మండల కన్వీనర్ గజేంద్ర, గూడూర్ రమేష్, సూర్యప్రకాశ్ రెడ్డి, గుడిపల్లి కళ్యాణ్, నాయకులు ఉన్నారు.

## వైద్య శిబిరములు సద్వినియోగం చేసుకోండి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : విన్సెంట్ ఫెర్రర్ మెమోరియల్ వృద్ధుల దివ్యాంగుల త్రైమాసిక గ్రామీణ వైద్య శిబిరములు ఈ నెల 23వ తేదీ మండల పరిధిలోని ధర్మపురి గ్రామంలో గల మండల పరిషత్ యూపీ స్కూల్లో నిర్వహిస్తున్నట్లు క్యాంపు ఆర్గనైజర్ డాక్టర్ చిందులూరు సత్య నిర్ధారన్ తెలిపారు. ఈ సందర్భంగా ధర్మపురి గ్రామంలోని ఎంపీ యుపిఎస్ పాఠశాలలో నేత్ర, దంతా, వివిధ రకాల జబ్బుల ఉచిత చికిత్స శిబిరం యొక్క కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం డాక్టర్ సత్య నిర్ధారన్ మాట్లాడుతూ సంవత్సరంలో మార్చి, జూన్, సెప్టెంబర్, డిసెంబర్ నెల యందు ఉచిత చికిత్స శిబిరములను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్లు ఎం సాహిద్, డా మనోజ్ కుమార్, డాక్టర్ ఎం, నాగరాజు ఆచారి, డాక్టర్ రమ్యత బండి, ఎస్వి రాజు బెంగళూరు వారు రోగులకు వైద్య చికిత్సలను అందించడం జరుగుతుందని తెలిపారు. మూడు నెలలకు ఒకసారి ధర్మపురి గ్రామములో వైద్య శిబిరములను నిర్వహించేందుకు యువర్స్ ఫౌండేషన్ రావడం పట్ల వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఇటీవల పెనుగొండలో జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మెహర్ బాబా సెంటర్ అధ్యక్షురాలు సుజాతకు మహిళా శిరోమణి అవార్డు రావడం పట్ల ప్రత్యేక అభినందన శుభాకాంక్షలు తెలుపుతూ, పాఠశాలలో కూడా సుజాతను గౌరవంగా సత్కరించి అభినందనలు తెలిపారు. తదుపరి పాఠశాల విద్యార్థులకు చాక్లెట్లు, బుక్స్, పెన్నులు తదితర విద్యాసామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు నాగేంద్ర, మెహర్ బాబా సెంటర్ అధ్యక్షురాలు సుజాత, మెహర్ బాబా వృద్ధుల వైద్య శిబిరం నిర్వాహకులు కృష్ణమూర్తి, బీరే శ్రీరాములు, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పట్టణ పరిశుభ్రతలో అధికారులు విఫలం

### – తపాలా శాఖ , విద్యుత్ శాఖల మధ్య చెత్త తాండవం

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని సంత మార్కెట్ వీధి 14వ వార్డు సచివాలయ పరిధిలో తపాలాశాఖ కార్యాలయం , విద్యుత్ శాఖ కార్యాలయం మధ్య చెత్త మరియు వ్యర్థపదార్థాలతో రోడ్డులో సగభాగం నిండిపోయింది. ప్రతిరోజు ప్రాంతంలో తపాలా శాఖ కార్యాలయంలో మరియు విద్యుత్ శాఖ కార్యాలయంలో కార్యనిమిత్తమై వందలాది మంది ప్రజలు వస్తూ పోతూ నిత్యం రద్దీగా ఉంటుంది. అంతేకాకుండా అక్కడ ఉన్న ఇళ్లల్లో నివసిస్తున్న ప్రజల సైతం ఈ చెత్త వలన మరియు వస్తున్న దూర్వసన మరియు దోమల బెడద వలన పరిసర ప్రాంత ప్రజలు ఇళ్లలోని పిల్లలు అనారోగ్య పాలవుతున్నామని ప్రాంత ప్రజలు వాపోతున్నారు. ముఖ్యంగా ఇక్కడ ఒక గవర్నమెంట్ స్కూల్ మరియు ఒక ప్రైవేట్ స్కూల్ ఉన్నాయి. పిల్లలు స్కూల్ కి వెళ్లాలన్న ఈ చెత్త ముందు నుండే వెళ్ళాలి ఆలా వెళ్ళేటప్పుడు అక్కడ వచ్చే దూర్వసనతో పిల్లలు చాలా



ఇబ్బందులు పడుతూ రోగాల బారిన పడుతూన్నారు. అంతేకా కుండా చెత్తకు ఇరువైపులా పిల్లల రెండు స్కూల్స్ ఉన్నాయి.పోస్ట్ ఆఫీస్ కరెంటు ఆఫీస్ మధ్య ఎప్పుడూ జనాలతో రద్దీగా ఉండే ఈ ప్రదేశంలో జనాల మధ్య ఇటువంటి చెత్తను ప్రతి రోజు చూస్తున్న అధికారులు ఏమి పట్టించు కోవడం లేదు అని పరిసర ప్రాంత ప్రజలు వాపోతున్నారు.

# మడకశిర చెరువులన్నిటికీ నీరు నింపి రైతులను ఆదుకోవాలి..



మడకశిర మేజర్ న్యూస్:గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర బ్రాంచ్ కెనాల్ కు కాలువ ద్వారా మడకశిర చెరువులన్నిటికీ వెంటనే నీటితో నింపాలి.. 2016 లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా మడకశిర బ్రాంచ్ కెనాల్ ఏర్పాటుచేసి సాగునీరు త్రాగునీరు కోసం చెరువులకు నీటిని సరఫరా చేస్తామని అప్పటి టిడిపి ప్రభుత్వం గత వైసిపి ప్రభుత్వాలు చెప్పాయి కానీ ఇప్పటివరకు రెండుసార్లు అర కొరగ మాత్రమే బ్రాంచ్ కెనాల్ కు నీటిని వదిలారు వర్షాధారంపై ఆధారపడి పంటలు పండిస్తూ జీవనం సాగిస్తున్న రైతులకు హంద్రీనీవా మడకశిర బ్రాంచ్ కెనాల్ పూర్తి చేసి రైతులను పాడి పరిశ్రమను ఆదుకోవాలని అలాగే నిరుపయోగంగా ఉన్న పంపు హౌస్ లను ఉపయోగంలోకి తీసుకు రావాలని రైతు సంఘం డిమాండ్ చేసింది ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హరి,,జిల్లా కమిటీ సభ్యులు సోమ్ కుమార్,,వేమారెడ్డి,రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## నాటుసారా నిర్మూలన కోసం ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు



నార్పల,మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నాటు సారాయి సంపూర్ణ నిర్మూలన కోసం నవోదయం 2.0 లో జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగ మద్దయ్య ఆధ్వర్యంలో నార్పల మండలంలోని గూగూడు గ్రామంలో వీధి వీధినా తిప్పి డబ్బు కళాకారుల చేత అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడమైనది. శింగనమల మండలంలోని నాగులగుడ్డం తాండా గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామ్మోహన్ రెడ్డి, బుక్కరాయసముద్రము ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగ సునీతా రాణి పాల్గొన్నారు.నాటు సారా తాగడం వల్ల కలిగేటటువంటి అనారోగ్య సమస్యల గురించి డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య తెలియజేశారు. ప్రజల చేత నవోదయం 2.0 ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఇనస్పెక్టర్ నాగ సునీతా రాణి మాట్లాడుతూ ఎవరైనా నాటు సారాయి తయారు చేసిన, అమ్మినా, రవాణా చేసిన చట్ట పరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు తెలియజేశారు. నవోదయం ప్రచార రథాన్ని నాగులగుడ్డం తాండాలో,కేకే తాండాలో డప్పు కళాకారులు తమ జానపద పాటలు చేత ప్రజలలో అవగాహనను కల్పించారు. కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ షఫీ, కానిస్టేబుల్ గిరీష్ కుమార్, రంగనాయకులు, జిలాన్, రాధమ్మ, కోమల పాల్గొన్నారు.

## వేరుశనగ పంటను పరిశీలించిన అధికారులు



బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండలం పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో బుధవారం ఏరువాక శాస్త్రవేత్త, సీనియర్ విత్తన ధ్రువీకరణ అధికారి వేరుశనగ పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ డాక్టర్ కే రామసుబ్బయ్య,, సీనియర్ విత్తన ధ్రువీకరణ అధికారి కే నాగ శివయ్యలు పొలాలను పరిశీలించి ప్రస్తుతం వేరుశనగ పంట కాయ అభివృద్ధి దశ నుంచి కోత దశ వరకు ఉన్నదని, అక్టోబర్ లో సాగు చేసిన వేరుశనగ పంట కోయడం జరిగిందని, దీనిలో ఎకరానికి ఆరు నుంచి ఏడు బస్తాలు మాత్రమే దిగుబడి వచ్చిందన్నారు. దిగుబడి తగ్గడానికి వేరుశనగ పంటకు మచ్చ తెగుళ్లు ఆశించడం వల్ల దిగుబడి తగ్గిందన్నారు. నవంబర్, డిసెంబర్ మాసాల్లో సాగుచేసిన వేరుశనగ పంట ఆశాజనకంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విత్తన ధ్రువీకరణ అధికారులు బి కిరణ్మయి బి తేజస్విని , ఎం బిక్షపతి కృష్ణాపురం గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కల్లుగీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రొహిబిషన్ ,ఎక్సైజ్ సూపరింటెండెంట్ అధికారి కి ఏపీ కల్లుగీత పనివారుల సంఘం ఆధ్వర్యంలో ఏపీ చేతివృత్తిదారుల సమైక్య రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు సి లింగమయ్య, గీత పనివారల సంఘం ఈ. సంగమేష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్య దర్శి ఈ. రఘులు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో కల్లుగీత కార్మికులకు గుర్తింపు కార్డు ఎన్నిమార్లు అడిగినా ఇవ్వడము లేదన్నారు. ఒకసారి ఎక్సైజ్ వారిని కలిసి మాకు గుర్తింపు కార్డులు ఇప్పించమని కోరారు. జిల్లాలో ఈత వనాలు అంతరించిపోతున్నాయన్నారు. ప్రభు త్వం ఈత విత్తనాలు సరఫరా చేయాలని, ఈత వనాలను గుర్తించి ఈత విత్తనాలు సప్లయ్ చేయాలన్నారు. . ఈ కార్యక్రమంలో చేతివృత్తిదారుల జిల్లా కార్యదర్శి సి. వి. హరికృష్ణ, నాగప్ప, కల్లుగీత పనివాళ్ల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ఈ. సంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఎల్.సి కాలువ ద్వారా పాములాయి చెరువుకు నీరు ఇవ్వండి..

- జలవనరుల శాఖ మంత్రిని కోరిన పాములాయి గ్రామస్తులు..
- పరిటాల సునీతమ్మ, శ్రీరామ్‌తో కలసి మంత్రి వద్దకు వెళ్లిన గ్రామస్తులు..
- సానుకూలంగా స్పందించిన మంత్రి నిమ్మల రామానాయుడు..

**రామగిరి మేజర్ న్యూస్:** హెచ్.ఎల్.సి కాలువ ద్వారా తమ గ్రామానికి నీరు ఇవ్వాలని అనంతపురం రూరల్ మండలంలోని పాములాయి గ్రామస్తులు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు కు విజ్ఞప్తి చేశారు. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ తో కలిసి అసెంబ్లీ లో మంత్రి వద్దకు వెళ్లారు. తమ గ్రామంలో నీటి సమస్య గురించి వివరించారు. హెచ్.ఎల్.సి కాలువ ద్వారా ఇప్పటివరకు అనధికారికంగా నీరు తీసుకుంటున్నామని.. ఒక్కోసారి నీరు రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. అసలే భూగర్భ జలాలు తక్కువగా ఉన్న తమ ప్రాంతంలోని చెరువుకి నీరు రాకపోతే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటామని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే తుంగభద్ర హై లెవెల్ కెనాల్ నుంచి తూము ఏర్పాటుచేసి.. తమకు శాశ్వతంగా కేటాయింపులు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామంలో పరిస్థితుల గురించి పరిటాల సునీత, శ్రీరామ్ మంత్రికి వివరించారు. దీనిపై మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించారు. అధికారులతో మాట్లాడి తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు...

### ఎమ్మెల్సీ బీటీ నాయుడుకు శుభాకాంక్షలు..

ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన బీటీ నాయుడును మంత్రి సవిత, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ కలిశారు. ఆయనకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బీటీ నాయుడు సునీత, శ్రీరామ్ ని ఎంతో ఆప్యాయంగా పలకరించారు. గతంలో అనంతపురం జిల్లా అబ్జర్వర్ గా పనిచేసిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. బీటీ నాయుడు... పార్టీకి ఎన్నో సేవలు అందించారని పరిటాల సునీత, శ్రీరామ్ అన్నారు ఆయనకు అధిష్టానం తగిన న్యాయం చేసిందని అభిప్రాయపడ్డారు. అనంతరం బీటీ నాయుడును పరిటాల శ్రీరామ్ ఘనంగా సత్కరించారు.

# గౌడ సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

- ప్రారంభించిన మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు

ధర్మవరం మేజర్ న్యూస్: మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో ధర్మవరం బాలికల జూనియర్ కళాశాల వద్ద వేసవి వేడిమి నుండి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ధర్మవరం బిజెపి పార్టీకి చెందిన ఈడిగ గౌడ సంఘం నాయకులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు తాగునీరు అందించేందుకు ఏర్పాటు వేసిన చలివేంద్రాలను మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీశ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీశ్ బాబు మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజలకు తాగునీరు లభించేందుకు వీలుగా ఈ చలివేంద్రాలను ఏర్పాటు చేయడం చాలా, సంతోషంగా ఉంది. ప్రజల అవసరాలను గుర్తించి ఈ ప్రయత్నం చేపట్టిన ఓం ప్రకాష్ గౌడ్, మంజునాథ గౌడ్,చంద్రశేఖర్ గౌడ్, ముత్యాలు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలి. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు ప్రభుత్వ పథకాలను



ఉపయో గించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్ర, రూరల్ అధ్యక్షులు గొట్లూరు చంద్ర, డోలా రాజారెడ్డి, శ్యామరావు,శంకర చంద్రా, నబీ రసూల్,జిల్లా ఉపాధ్యక్షుడు సాకే ఓబులేసు, అంగజాల రాజు, వీరనారప్ప, ఆనంద్ ,మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌ను కలిసిన బిందునగర్ మారుతి రెడ్డి



పరిగి మేజర్ న్యూస్:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైఎస్ఆర్‌సీపీ) అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బుధవారం తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా ఉషా శ్రీ చరణ్ ఆధ్వర్యంలో బిందు నగర్ మారుతి రెడ్డి కలిశారు మాజీ ముఖ్యమంత్రి వ్యక్తిగతంగా ఒక్కొక్కరిని పేరుపేరునా పలకరించి వారి యోగా క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో వైఎస్ జగన్ మాట్లాడుతూ ఎవరు అధైర్యపడవద్దని అందరికీ పార్టీ అండగా ఉంటుందని తోడుగా ఉంటామని అందరు కలిసికట్టుగా ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందని చెప్పారు.

## నీటి సమస్య పరిష్కరించాలని ఎంపిడివో కార్యాలయం ఎదుట ధర్నా



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో నెలకొన్న నీటిసమస్య ను పరిష్కరించాలని బుధవారం సిపిఐ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్య దర్శి ఆంజనేయులు మాట్లాడుతూ 20 రోజులుగా మరువ వీధిలో నీరు లేక ఇబ్బందులు పడుతుం టే ఏ ఒక్కరూ కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహారి స్తు న్నారన్నారు. ఈక్కడ 50 ఇల్ల కు ఒక్క వీధి కుళాయి మాత్ర మే ఉందని, ఆ కుళాయిలో నీళ్లు కూడా తక్కువ వస్తున్నాయ ని ఎన్ని సార్లు చెప్పిన వినే నా తుడే లేదని ఇంటి యింటికి కుళాయి అని ఇంత వరుకు వేయ లేదని, ఎప్పటికైనా కుళాయిలు ఇంటింటికి ఏర్పాటు చేయాలనీ మండల కేంద్రం లో నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. నీటి సమస్య తలేత్త కుండా చూడా లని ఎంపీడీఓ రాబర్ట్ విల్సన్ కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్య దర్శి చలపతి, సిపిఐ నాయకులు, రత్న బాయి, దేవేంద్ర, నారా యణ, జయమ్మ, పద్మావతి, మరువ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ప్రాణం తీసిన వివాహేతర సంబంధం



హిందూపురం మేజర్ న్యూస్:- రూరల్ మండల పరిధిలోని మలుగూరు చెరువు కట్ట సమీపంలో సద్దాం (29) ను తన బంధువులతో కలిసి కొడవళ్ల తో నరికి దారుణ హత్య చేసిన షఫీ అనే వ్యక్తి. తన భార్య అయేషాతో సద్దాం అక్రమ సంబంధం కలిగి ఉన్నాడనే కారణం తోనే హత్య చేసినట్లు పోలీసుల వద్ద షఫీ వెల్లడి. సద్దాం మరియు షఫీ భార్య ఐయేషా ఇరువురు రేషమ్ దారం తీసే కార్మికులుగా ఒకే చోట పని చేసేవారు ఈ క్రమంలో ఇరువురికి మధ్య స్నేహ ఏర్పడి అది అక్రమ సంబంధం గా దారితీసింది. కొన్ని నెలల క్రితం ఆయేషాను భర్త షఫీ వదిలేసి మరో మహిళతో అనంతపురంలో కాపురం పెట్టాడని ఆ సమయంలో సద్దాం ఆయేషాను చేరదీసి ఇరువురు కలిసి ఉండేవారని షఫీ కు బంధువుల ద్వారా తన భార్య అయేషా మరొక వ్యక్తితో ఉండడం తెలిసి నెలరోజుల క్రితం వచ్చి ఇద్దరితో గొడవ పడ్డాడు పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగి ఎవరిళ్లకు వాళ్లు వెళ్లారు అయితే నిన్నటి రాత్రి సద్దాం ఆయేషాలు హిందూపురం ప్రభుత్వాసుపత్రి సమీపంలో ఉండగా షఫీ చూసి గొడవపడి సద్దాం ద్విచక్ర వాహనంలో ఎక్కించుకుని వెళ్లారు వెంటనే అయేషా పోలీసులకు సమాచారం ఇవ్వగా సద్దాం ఫోన్లో ట్రేస్ చేసుకుంటూ పోలీసులు రాత్రి 12 గంటల సమయంలో వెళ్లగా అప్పటికే కొడవలతో నరికి చంపినట్లు గుర్తించారు పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు. అక్రమ సంబంధం కారణంగానే హత్య జరిగినట్లు పోలీసులు తెలిపారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవానికి సర్వం సిద్ధం

## – చింత చెట్లు..భారీ మోకులు – ఎటు చూసినా దవనం, మిరియాలు.. కుంకుమ అమ్మకాలు

కదిరి, మేజర్ న్యూస్ : శ్రీమత్ ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అత్యంత వైభవంగా జరిగే శ్రీవారి బ్రహ్మ రథోత్సవం ( తే రు) గురువారం వైభవంగా సాగనుంది. కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ సహకారం, ఆలయ అధికారులు రథోత్సవానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. శ్రీవారికి గురువారం ఉదయం 7 గంటల నుంచి 7.45 గంటల వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారిని రథోత్సవంపై అలంకరించి తిరువీధుల గుండా ఊరేగిస్తారు. బ్రహ్మ రథోత్సవానికి ఆంధ్ర, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక లక్షలాది మంది భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకుంటారు. తేరు పై ఉన్న స్వామివారిని దర్శించుకొని దవనం మిరియాలు చల్లి.. రథోత్సవానికి కొబ్బరి కాయలు కొట్టి భక్తులు మొక్కులు తీర్చుకుంటారు.

### చింత తెడ్లు..భారీ మోకులు

శ్రీవారి బ్రహ్మోత్సవం పై ఊరేగుతుంటే రథచక్రాలు సులభంగా కదిలేందుకు స్వామి కాపులు తెడ్లు వేసి మోకులు లాగడం ఆనవాయితీగా వస్తోంది. మూర్తి పల్లి, కుటాగుళ్ల గ్రామాలకు చెందిన స్వామి కాపులు వందలాదిమంది హాజరై రథ చక్రాలకు ఇరువైపుల తెడ్లు వేసి నెట్టుతూ రథాన్ని లాగ డానికి సహకరిస్తారు. రథం లాగడానికి 100 అడుగుల పొడవునా భారీ మోకులు రెండువైపులా ఏర్పాటు చేస్తారు. పుణ్యం లభించాలన్న.. శ్రీవారి రథం లాగితే



శుభం జరుగుతుందని భక్తుల నమ్మకం.

### ఎటు చూసినా దవనం, మిరియాలు, మల్లెపూలు

అత్యంత పవిత్రమైనవి దవనం మిరియాలు మల్లెపూలు శ్రీవారికి ఎంతో ప్రీతి పాత్రమైనవి. రథోత్సవానికి లక్షలాది మంది భక్తులు తరలి రావడం వల్ల స్వామి వారు ఉగ్రరూపం లో ఉంటారు. శ్రీవారికి శాంతింప చేయడానికి శీతల పానీయాలు సుగంధ ద్రవ్యాలు ఉన్న దవనం, మిరి యాలు మల్లెపూలు రథంపై భక్తులు చల్లుతారు. దీర్ఘకాలికంగా పులిపిర్లు అనారోగ్యం తో ఉన్నవారు శ్రీవారికి దవనం మిరియాలు చల్లి వేడుకుంటే అవి నయమవుతాయని



భక్తుల నమ్మకం. కదిరి మల్లెలు దవనం సువాసనలు వెదజల్లుతుంటాయి. శ్రీవారికి సమర్పిస్తే అనుగ్రహం కలుగుతుందని భక్తుల విశ్వాసం.

### భారీగా అన్నదాన ఏర్పాట్లు

బ్రహ్మ రథోత్సవానికి వచ్చే భక్తులకు బుధవారం రాత్రి పట్టణానికి చేరుకోవడం జరిగింది. బస్సులు భోజనాల కోసం ఇబ్బందులు పడకుండా పలుచోట్ల గురువారం రాత్రి ఉచిత భోజన ఏర్పాట్లు చేశారు. గురువారం బ్రహ్మ రథోత్సవానికి విచ్చేసే లక్షలాది మంది భక్తులు ఆకలితో ఇబ్బందులు పడకుండా పట్టణంలోని వేమారెడ్డి కూడలి నుంచి టవర్ క్లాక్ వరకు, అలాగే హిందూపురం రోడ్డు, మున్సిపల్ కార్యాలయం, పశువైద్య శాఖ కార్యాలయం, బైపాస్ రోడ్డు తదితర ప్రాంతాలలో పట్టణానికి చెందిన స్వామి భక్తులు అన్నదానం ఏర్పాట్లు చేపట్టడం జరిగింది. గురువారం ఉదయం నుంచి స్వామి వారి బ్రహ్మ రథోత్సవం యథాస్థానానికి చేరేవరకు అన్నదాన కార్యక్రమం కొనసాగనుంది.

# తహసిల్దారులు, సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలి

## – జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: తహసీల్దార్లు, సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు కింద రీ సర్వే, పిజిఆర్ఎస్, పలు రెవెన్యూ అంశాలపై జిల్లాలోని ఆర్డీవోలు, డిప్యూటీ సర్వే ఇన్స్పెక్టర్లు, మండల తహసీల్దార్లతో , మండల సర్వేయర్లకు, డిప్యూటీ తహసీల్దార్లకు అవగాహన నిర్వహించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ మాట్లాడుతూ మండల తాహసిల్దార్ ఇంటి నివేశ స్థలం సర్టిఫికెట్ మాన్యువల్ గా ఇవ్వకూడదని,తహసిల్దార్ డిజిటల్ కి దిగువ సిబ్బందికి ఇవ్వకూడదన్నారు. తహసిల్దార్ దగ్గరే డిజిటల్ కి ఉంచుకోవాలని, తహసిల్దార్ లకు ఎలాంటి ఇబ్బంది వచ్చిన ఆర్డీవోలకు తెలియజేయా లని,ఆర్డీవోలకు ఎలాంటి సమస్య వచ్చిన డిఆర్ఓ , జాయింట్ కలెక్టర్ ను సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. తహసిల్దార్లు మండల కేంద్రంలోని నివాసం ఉండాలని ఆదేశించారు..రీ సర్వే కార్యక్రమం సక్రమంగా జరిగితే భూ సమస్యలు తగ్గుతాయన్నారు.పీజీఆర్ఎస్ లో వచ్చిన వినతలపై సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో ఆ సమస్యను పరిశీలించి పిటిషన్ దారుడుతో మర్యాదపూర్వకంగా మాట్లాడి సమస్యను పరిష్కరించడానికి చర్యలు చేపడుతున్నట్లు వివరించాలని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మీ పిటిషన్ తిరస్కరించుచున్నామని కారణాలు తెలపాలన్నారు. మండల సర్వేయర్లు, గ్రామ సర్వేల హద్దుల గుర్తింపు విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించారు, భూ యజమానికి ముందుగా రీ సర్వే గురించి తెలియజేయాలని ఆదేశించారు. సర్వేలో తప్పులు లేకుండా అలాంటి పరిస్థితి రాకుండా ప్రస్తుత సర్వేలో ఉండొద్దని అధికారులకు ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలను ఇచ్చిందని,దానిని కచ్చితంగా పాటించా లని అధికారులను ఆదేశించారు.. ఐవఆర్ఎస్ రిపోర్టులో అమరాపురం, ఆగలి, చిలమత్తూరు, రొద్దం, రొల్ల, సోమందపల్లి సర్వేర్లపై వచ్చిన ఆరోపణలపై సంబంధిత ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు అందజేయాలన్నారు.జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో త్వరలో నిర్వహించే ఆంధ్రప్రదేశ్ రీ సర్వే ప్రాజెక్టు క్రింద జిల్లాలోని 25 మండలాలలో 25 గ్రామాలను పైలెట్ గ్రామాలుగా ఎంపిక చేసుకుని సర్వేను ప్రారంభించడం జరుగుతుం దన్నారు. ఆర్డీవోల ఆధ్వర్యంలో రీ సర్వే పై ప్రతి గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి గ్రామసభలు నిర్వహించాలన్నారు.గ్రామ సరిహద్దులను గుర్తించి గ్రామంలోనీ అన్ని ప్రభుత్వ భూములను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 20వ తేదీ నుండి నిర్వహించే రీ సర్వేకు ముందుగా ప్రతి రైతుకు,



పట్టదారునికి నోటీసులు జారీ చేయాలన్నారు.రీ సర్వే కు సంబంధించి ఇచ్చిన ఎస్ఓపి ని తప్పకుండా పాటించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. గ్రామాన్ని 200 నుండి 250 ఎకరాల బ్లాక్లుగా విభజించాలని, ప్రతి గ్రామానికి అవసరాన్ని బట్టి 3 నుండి 4 బృందాలను కేటాయించాలని, ప్రతి బృందంలో ఇద్దరు విలేజ్ సర్వేయర్లు, 1 విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ మరియు 1 విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్ ని కలిగి ఉండాలని,పై బృందాలతో పాటు, ఆ గ్రామంలో పని చేస్తున్న ఒక విలేజ్ సర్వేయర్ మరియు ఒక విలేజ్ రెవెన్యూ ఆఫీసర్తో ప్రతి గ్రామానికి ప్రత్యేకంగా కమ్యూనికేషన్ ప్రయోజనం కోసం ఒక ప్రత్యేక బృందాన్ని నియమించాలని, వారు ఎక్కడ సమస్య తలెత్తినా హాజరు కావాలన్నారు. ఈ విధంగా సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని జిల్లా సర్వే అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో లు పుట్టపర్తి సువర్ణ, ధర్మవరం మహేష్, కదిరి శర్మ, పెనుగొండ ఆనంద్, సర్వే అండ్ ల్యాండ్ అధికారి విజయశాంతి, జిల్లాలోని 32 మండలాల తహసిల్దార్ లు, మండల సర్వేర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# అనుమానిత గృహాలపై పోలీసులు దాడి...

హిందూపురం మేజర్ న్యూస్ :- పట్టణంలోని మోడల్ కాలనీలో ఓ ఇంట్లో గుర్తు తెలియని యువతీ, యువకులు రహస్యంగా వచ్చి పోతున్నారని స్థానికుల సమాచారం మేరకు ఆ గృహాలపై రాత్రి పోలీసులు దాడులు నిర్వహించారు.ఆ ఇంట్లో ఉన్న ఓ మహిళను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామని సీఐ కరీం తెలిపారు.అయితే గత కొంతకాలంగా మోడల్ కాలనీ ప్రాంతంలో రహస్యంగా వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది...

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణ దుర్గం, శెట్టూరు, కంబదూరు,
బ్రహ్మసముద్రం, యాడికి, అమడగూరు,
గుడిబండ, అమరాపురం, కనగానపల్లి

# జేఎన్టీయూలో పలువురికి పదోన్నతులు...

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాల మేరకు కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి భోధన నేతర సిబ్బందికి పదోన్నత ఉత్తర్వులు జారిచేశారు. బి.ఎస్. కృష్ణ కుమార్ ఫిట్టర్-కం వెల్డర్ నుంచి మేస్త్రి గా పదోన్నతి పొందారు . పి. హర్ష వర్ధన్ రెడ్డి రికార్డ్ అసిస్టెంట్ నుంచి జూనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పొందారు . సి. పవన్ కుమార్ క్లీనర్ నుంచి స్టీవార్డ్ గా పదోన్నతి పొందారు. ఎస్. మారెన్న ఆఫీస్ సభార్డినేట్ (అటెండర్) నుంచి రికార్డ్ అసిస్టెంట్ పదోన్నతి పొందారు . ఎస్. నరశిం హుడు ఆఫీస్ సభార్డినేట్ (అటెండర్) నుంచి బ్లాక్ స్మిత్ గా పదోన్నతి పొందారు . ఎం. గోపి క్లీనర్ నుంచి అసిస్టెంట్ కుక్ గా పదోన్నతి పొందారు.

పదోన్నతి పొందిన భోధనేతర సిబ్బంది ని ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్, ఆచార్య ఎన్. దేవన్న, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య కే. మాధవి, డి ఆర్ లు మధుసూధన రెడ్డి, రంగా నాయక్, యూనివర్సిటీ ఏఆర్ ఎస్. నాగభూషణ, జయకృష్ణ, రమేష్ గౌడ్, ఎస్. థామస్ లు అబినందనలు తెలియజేశారు.



# అధైర్య పడకండి అండగా ఉంటాం

## వైసిపి కార్యకర్తలకు నాయకుల భరోసా



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** కార్యకర్తలు అధైర్య పడకండి అండగా ఉంటామని వైసిపి కార్యకర్తలకు నాయకులు బుధవారం భరోసా ఇచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో స్థానిక అల్లిపిర స్వామి ఆశ్రమంలో వైసిపి మండల కన్వీనర్ కురువ హనుమంతరాయుడు అధ్యక్షతన మండల స్థాయి కమిటీ సమావేశం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి రాధాస్వామి, కమల నాగరాజు, మండల వ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్ సీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల కోసం కులమత రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రజల బీదారుడికి అనేక సంక్షేమ ఫలాలు అందించిన జగన్ వచ్చే కచ్చితంగా ముఖ్యమంత్రి పదవి చేపడతారని కార్యకర్తలు అంతవరకు సమన్వయం పాటించాలన్నారు. మండల వ్యాప్తంగా వైఎస్ఆర్సిపి ప్రజా సంఘాల నాయకుల ఎంపిక కార్యక్రమం త్వరలో పూర్తి చేస్తామని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి,మొదటి సంతకం చేసిన డీఎస్సీ కూడా మర్చిపోయి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్న చంద్రబాబు పాలనపై ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలన్నారు. అనంతరం వైసిపి మాజీ మండల కన్వీనర్ సత్యనారాయణశాస్త్రి, తాజా కన్వీనర్ హనుమంత రాయుడులను దుశాల్వ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. నూతన కన్వీనర్ హనుమంతరాయుడు మండల వ్యాప్తంగా సీనియర్ నాయకుల సహకారంతో కార్యకర్తలను కలుపుకొని ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, హనుమంతరాయుడు, సత్యనారాయణ శాస్త్రి, మండల వ్యాప్తంగా సర్పంచులు, ఎంపీటీసీలు నూతనంగా ఎన్నికైన తాలూకా స్థాయి ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన కౌలు చట్టాన్ని తీసుకురావాలి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కౌలు రైతుల రక్షణ కోసం కూటమి నూతన కౌలు రైతు చట్టాన్ని తీసుకురావాలని జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు డిమాండ్ చేశారు. బుధవారం సంబంధిత వినతి పత్రాన్ని చిన్న ముష్టూర్ సచివాలయం పంచాయతీ కార్యదర్శి రమణ కుమార్ ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు వెంకటేశులు మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వ సి సి ఆర్ సి చట్టాన్ని రద్దు చేస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చట్టం ముసాయిదా తయారుచేసి, సమావేశాలు నిర్వహించి కౌలు రైతుల అభిప్రాయాలను తీసుకున్నట్లు చెప్పారు. ఫిబ్రవరి 24 నుంచి జరిగే శాసనసభ సమావేశాల్లో నూతన కౌలు రైతు చట్టాన్ని ఆమోదించాలని కోరుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 70 నుంచి 80 శాతం భూమి కౌలు రైతుల సాగు చేస్తున్నారని, గత వైకాపా ప్రభుత్వం ఉన్న చట్టాలన్నీ రద్దు చేసిందని విమర్శించారు. పంట సాగు హక్కు చట్టం 11 నెలలు మాత్రమే పెట్టినట్లు, భూ యజమాని సంతకం తప్పనిసరి చేశారని, చాలామంది రైతులకు కౌలు రైతు కార్డులు రాకపోవడంతో రైతులు అన్ని విధాల నష్టపోయినట్లు గుర్తు చేశారు. కొత్తగా తీసుకొచ్చే నూతన కౌలు రైతు చట్టంలో యజమాని సంతకం తొలగించి, రాజకీయ, కుల వివక్ష లేకుండా కౌలు రైతులందరికీ ప్రయోజనం కలిగే విధంగా నూతన చట్టాన్ని తీసుకురావాలని నాయకులు పెద్ద ముష్టూర్ వెంకటేశులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతులు నాగరాజు, తిమ్మప్ప, కిష్టప్ప, రామప్ప పాల్గొన్నారు.





# రోడ్డు విస్తరణ పనుల కోసం ఇల్లు కోల్పోయిన బాధితుల ధర్నా

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** బూదిలిలో ముదిగుబ్బ కోడూరు (342) రోడ్డు విస్తరణ పనుల కోసం ఇల్లు కోల్పోయిన బాధితులు బుధవారం ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ కు వారి సమస్యలను విన్నవించుకున్నారు. అనంతరం పేదల సమస్యలపై జిల్లా కలెక్టర్ తో జిఎం శేఖర్ ఫోన్ ద్వారా సమస్యను వివరించారు. అయితే ప్రైవేట్ పరిశ్రమ వైపు రోడ్డు విస్తరణకు కనీసం పరిశ్రమకు ఎలాంటి నష్టం జరగకుండా రోడ్డు మళ్లించి, పేదలు వున్న వైపు 12అడుగులకు పైగా రోడ్డు నిర్మాణం చేపట్టారని పేదలు జిఎం శేఖర్ దృష్టికి తీసుకెళ్ళారు.

# బీకాం రిటైల్ ఆపరేషన్ అప్రెంటిస్ కోర్సులో మెరుగైన ఉపాధి అవకాశాలు





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** స్థానిక డిగ్రీ కళాశాలలో వచ్చే 2025 -26 విద్యా సంవత్సరానికి అప్రెంటిషిప్ ఎం బేడెడ్ డిగ్రీ ప్రోగ్రాంలో భాగంగా బీకాం కోర్సులో రిటైల్ ఆపరేషన్ అనే కొత్త కోర్సును తీసుకొస్తున్నట్లు మంగళగిరి కళాశాల విద్యా కమిషనర్ క్రిస్ప్ బృందం వెల్లడించారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ జి రామకృష్ణ అధ్యక్షతన రిటైల్ ఆపరేషన్ కొత్త కోర్సుపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మూడు సంవత్సరాల డిగ్రీ ప్రోగ్రాంలో రెండు సంవత్సరాలు విద్యాబోధన, మూడో ఏడాది దేశవ్యాప్తంగా ప్రసిద్ధి చెందిన నగరాల్లో స్టయిఫండ్ అప్రెంటిషిప్ కోర్సు విద్యార్థులకు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ విధానంలో ఉపాధి అవకాశాలు మెరుగ్గా ఉంటాయని ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ జి. రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ టి. ఎన్ మస్తానప్ప, కామర్స్ అధ్యాపకులు నీలి వెంకటేశులు, రామాంజనేయులు, ప్రభాకర్, నాగేందర్ రెడ్డి, గుప్త, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# విజయవాడ దుర్గమ్మ ఖడ్గమాలార్చన సేవలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబం



## కుటుంబ సభ్యులతో కలసి అమ్మవారి దర్శనం

### కుమారుడు మణిహాస్ జన్మదిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి ఖడ్గమాలార్చన సేవలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి కుమారుడు దగ్గుపాటి మణిహాస్ జన్మదినం సందర్భంగా బుధవారం అమ్మవారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయానికి వెళ్ల... ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఖడ్గమాలార్చిన సేవలో పాల్గొన్నారు. వేద మంత్రాలతో ఎమ్మెల్యే దగ్గుపాటి కుటుంబసభ్యులను ఆలయ అర్చకులు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ అమ్మవారిని కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. దుర్గమ్మ ఆశీస్సులతో రాష్ట్రం చల్లగా ఉంటుందని ఆయన ఆకాంక్షించారు.



# ఒక్క డోసు టీకాతో జీవితాంతం రక్షణ

## గుండ్లపల్లిలో దూడలకు బ్రూ సెల్లో సిస్ వ్యాధి నివారణ టీకాలు

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నారింజ గుండ్లపల్లి గ్రామం నందు బుధవారం 4 నెలలు నుంచి 8 నెలల వయసు కలిగిన పెయ్యదూడలకు జాతీయ వ్యాధి నియంత్రణ కార్యక్రమములో భాగంగా పశుసంవర్ధక శాఖ, బెలుగుప్ప పశు వైద్యాధికారి డాక్టర్ రమేష్ పర్యవేక్షణలో ఉచితంగా బ్రుసెల్లోసిస్ వ్యాధి నివారణ టీకాలు వేశారు. ఈ టీకా వేయించడం ద్వారా ఈ దూడల యొక్క జీవితకాలంలో బ్రుసెల్ లోసిస్ అనే వ్యాధి వలన అబార్షన్లు జరగకుండా నివారిస్తుందని పశు వైద్యాధికారి తెలియజేశారు. జీవితంలో ఒక్కసారి టీకా వేస్తే జీవితాంతం బ్రుసెల్లోసిస్ అనే వ్యాధి రాకుండా వ్యాధినిరోధక శక్తి ఉంటుందని కనుక నాలుగు నుంచి 8 నెలల వయస్సు కలిగిన పె య్య దూడలకు ప్రతి రైతు కూడా టీకాలు వేయించుకోవాలని ఈ సందర్భంగా పశువైద్యాధికారి తెలియజేశారు. బ్రుసెల్లోసిస్ అనే వ్యాధి జంతు సంక్రమిత వ్యాధి, అనగా జంతువుల నుండి మనుషులకు సంక్రమించేటటువంటి వ్యాధి. ఈ వ్యాధి సోకినచో మనుషులలో కూడా అబార్షన్లు, కీళ్ల నొప్పులు వచ్చి ఇబ్బందులు పడే అవకాశం ఉందని పశు వైద్యాధికారి తెలియజేశారు. పరోక్షంగా మనసుల ఆరోగ్యానికి కూడా మంచిది. 20 గేదె పెయ్యలకు, 5 ఆవు పెయ్యలకు టీకాలు వేసామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధక సహాయకులు చంద్రశేఖర్, పాడి రైతులు పాల్గొన్నారు.

# నేడే మీసేవ వారి ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ఇతర ప్రజా సేవలను అందించడానికి గ్రామ సచివాలయాలతో పాటు, మీసేవ కేంద్రాలకు నిర్వహణ బాధ్యత అనుసంధానం కల్పించిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ధన్యవాదములు తెలుపుతూ బెళుగుప్ప మండలం మీసేవ నిర్వాహకులు కృతజ్ఞతలతో గురువారం 20వ తేదీ స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్ చిత్రపటాలకు పాలాభిషేకం, అభినందనలు తెలుపు కార్యక్రమం నిర్వహించబడును. కావున మండలంలోని మీసేవ నిర్వాహకులందరూ తప్పకుండా పాల్గొనాలని మీసేవ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు జి గోవిందరాజులు తెలియజేశారు.

# ఆర్డిఎస్ యువజన విభాగం అనంతపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బండారి సురేంద్ర బాబు నియామకం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు తగరం రామాంజనేయులు నియామకపు ఉత్తర్వుల జారీ మేరకు రాయలసీమ దళిత సంఘం (ఆర్డిఎస్) యువజన విభాగం అనంతపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా బండారి సురేంద్ర బాబును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా రాయలసీమ దళిత సంఘం అనంతపురం జిల్లా యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ సురేంద్ర బాబు మాట్లాడుతూ రాయలసీమ దళిత సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు తరగం రామాంజనేయులుకి, రాయలసీమ దళిత సంఘం క్రమశిక్షణ రాష్ట్ర చైర్మన్ ఎగ్గుల శ్రీనివాసులుకి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానని, ఎంతో ముఖ్యమైన బాధ్యతలు అనంతపురం జిల్లా యువజన విభాగంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉత్తర్లు చేపట్టడం జరిగిందన్నారు. ఆర్డీఎస్ బలోపేతానికి కృషి చేస్తానని, ఎస్సీ ఎస్టీలను ప్రతి యువతి యువకులను ఒక్కరిని కలుపుకొని వారి సమస్యలే మా సమస్యలుగా ముందుకు వెళతామని, ఇంతటి బాధ్యత అప్పగించిన మా రాష్ట్ర అధ్యక్షులకు, క్రమశిక్షణ కమిటీ చైర్మన్ కు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు.

# రాయంపల్లిలో రీ సర్వే గ్రామసభ



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని రాయంపల్లి గ్రామ సచివాలయంలో రెండో దశ రీ సర్వే గ్రామసభను మండల సర్వే రత్నాకర్ బాబు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సర్వేయర్ రైతులకు రి సర్వే వివరాలను వివరించారు. అంతకు మునుపు ఆర్ఐ రామకృష్ణ, వీఆర్వో భాస్కర్, పంచాయతీ కార్యదర్శి వశికేరి మహేష్, గ్రామ రెవెన్యూ సహాయకులు రవికుమార్, రైతు సేవా కేంద్రం సిబ్బంది, స్థానిక రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకురాలు మీనాక్షి, తెదేపా నాయకులు ఓబుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి పథకాలకు బడ్జెట్లో కేటాయింపులు పెంచాలి

### ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కు సిఐటియూ విజ్ఞప్తి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని సత్యసాయి, శ్రీరామి రెడ్డి, సి డబ్ల్యూఎస్ తాగునీటి పథకాలలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పథకాల పరిరక్షణకు బడ్జెట్లో నిధులు పెంచాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు బుధ వారం అమరావతిలోని ఆయన కార్యాలయంలో సిఐటియు రాష్ట్ర ఉపాధ్య క్షులు జి ఓబులు ఆధ్వర్యంలో కార్మికులు కలిసి వినతి పత్రం అందజేశా రు. ఈ సందర్భంగా జి. ఓబులు మాట్లాడుతూ శ్రీరామీ రెడ్డి, సత్య సాయి పథకాలు 14 నుంచి 22 సంవత్సరాలుగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో ని లక్షలాది కుటుంబాలకు త్రాగునీరు అందించడం జరుగుతుందని, ఈ ప్రాజెక్టులలో అనేకమంది కార్మికులు పనిచేస్తున్నారని తెలిపారు. మోటర్లు, పైపులు, స్కాపర్లు మారడం, త్రాగునీటి సప్లై తీవ్ర ఇబ్బందులకు గురవు తుందని, మోటార్లను పునరుద్ధరించి, నాణ్యత లేని పైపుల స్థానంలో కొత్త వాటిని పునరుద్ధరించి బడ్జెట్లో తగిన కేటాయింపులు చేయాలని కోరారు. గత ప్రభుత్వంలో ప్రతిపాదించిన క్యూ సి, క్యూ ఏ కమిటీ, లీటర్ బేస్ విధానాన్ని రద్దు చేయాలని, కేంద్ర నిబంధనలకు విరుద్ధంగా 14 సంవత్సరాల తర్వాత కార్మికుల సంఖ్యను తగ్గించాలనే ప్రతిపాదనను రద్దు చేసి శ్రీరామ్ రెడ్డి, సత్య సాయి తాగునీటి పథకాలను కాపాడాలని కోరారు. ఈ పథకాలు లేకపోతే ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాగునీటి కి కటకట లాడే పరిస్థితి ఏర్పడతాయని తెలిపారు. ప్రభుత్వం తక్షణమే యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రభాకర్, వన్నూరు స్వామి, అశోక్ పాల్గొన్నారు.

# ఐటిఐలో సర్టిఫికేషన్ డే



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** సాంకేతిక విద్యతో ప్రతి రంగం లోనూ అభివృద్ధి సాధించ వచ్చని ఎం.జి.బి. మొబైల్స్ సిఇఒ పేర్కొన్నారు. బుధవారం ఉదయం స్థానిక ప్రభుత్వ బాలుర ఐటిఐలో ఏర్పాటు చేసిన సర్టిఫికేషన డేలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. నేటి ప్రపంచం సాంకేతిక రంగంలో పరుగులు తీస్తోందని, అందుకు అనుగునంగా విద్యను అభ్యసించి, అందులోని మెళకువలను ఎప్పటికప్పుడు అప్ డేట్ చేసుకుంటూ ఉండాలని పేర్కొన్నారు. ప్రత్యేకించి ఆటోమొబైల్ రంగం వేగం పుంజుకుంటూ ఉందని, ప్రస్తుతం బి. ఎస్. 6 వెహికల్స్ అధునాతనంగా రూపొందుతున్నాయన్నారు. పిన్సిపాల్ రామమూర్తి మాట్లాడుతూ.. ఐటీఐ లోని ఓజత మెకానిక్ ట్రేడులో (మహేంద్ర అండ్ మహేంద్ర), సెంటమ్ ఫౌండేషన్ ఆధ్యర్యంలో 4 లక్షల వ్యయంతో టెక్ కార్నర్ను రూపొందించారని, అది విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. మహేంద్ర మెంటర్ 79 మందికి స్వల్పకాలిక శిక్షణ ఇచ్చి, పరిక్షలు నిర్వహించారు. అందులో ఉత్తీర్ణులైన 70 మంది విద్యార్థులకు సిఇఒ సర్టిఫికెట్లు ప్రధానం చేశారని ఎం.జి.బి మొబైల్స్ వారి సహకారంతో టెక్ టెక్ కార్నర్ వారికి ప్రిన్సిపల్ ధన్యవాదాలు తెలిపారు. కార్యకమంగ హెచ్ ఆర్ నరేంద్ర, జి.ఎం రామకృష్ణ, ఐటిఐ సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో యువరైతు ఆత్మహత్యాయత్నం

- రూ. 20 లక్షల అప్పుతో రైతు విలవిల
- మూడేళ్లుగా బ్యాడికి మిరప సాగు
- అప్పుల ఊబిలోకి రైతు కుటుంబం

**కూడేరు, మేజర్ న్యూస్ :** కూడేరు మండల పరిధిలోని మరుట్ల -1 కాలనీలో ఓ యువ రైతు అప్పుల బాధతో ఆత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కూడేరు పోలీసు వారు, మరియు కుటుంబ సభ్యులు అందించిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మరుట్ల1 వ నివాసం ఉండే గొల్ల కుల్లాయప్ప పెద్ద కుమారుడు గొల్ల గోపాల్ యాదవ్ (40) మంగళవారం మధ్యాహ్నం సుమారు రెండు గంటల సమయంలో తోటలో ఉన్న క్లోరో ఫైరీఫాస్ అనే పురుగుమందు సేవించి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. బాధితుడు తన తల్లికి సంబంధించిన వ్యవసాయ భూమికి ఇద్దరు అన్నదమ్ములు భాగస్తులు కాగా తమ్ముడి భూమిని కూడా కౌలుకు తీసుకుని అన్నదమ్ములకు సంక్రమించిన భాగాలు రెండున్నర ఎకరాల భూమి కలిపి 5 ఎకరాలలో మూడు సంవత్సరాలుగా బ్యాడిగి మిరప సాగు చేసినట్లు బాధితుడి మామ గొల్ల శంకరయ్య విలేకరులకు వివరించారు. సుమారు 20 లక్షల రూపాయలు అప్పులు ఉన్నట్లు బాధితుడి భార్య వరలక్ష్మి ఆవేదనతో కన్నీరు పెట్టుకున్నారు. అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో కొన ఊపిరితో పోరాడుతున్న గొల్ల గోపాల్ యాదవ్ తన సంతానమైన కుమారుడు మంజునాథ డిగ్రీ చదవగా, తన కూతురు హారిక 10 వ తరగతి వరకు చదువుకుని తన తండ్రి వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీరక ఇబ్బందులు పడుతున్నాడని గమనించిన పిల్లలిద్దరూ చదువుని ముందుకు కొనసాగించలేక పోయామని వాపోయారు. దీంతో చదువుని బంద్ చేసుకున్నామని తెలిపారు. ఇందులో వ్యవసాయం కోసం గతంలో చేసిన అప్పులు కూడా తోడై రూ. 20 లక్షలు అప్పు ఉన్నట్లు బంధువులు పేర్కొన్నారు. అప్పులు తీర్చుకోలేని పరిస్థితి రావడంతో దిక్కుతోచని స్థితిలో ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని భార్య తెలిపారు.





## మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, వైయస్ఆర్ సీపీ నాయకులు.



**మడకశిర మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని బుధవారం వైయస్సార్సిపి నియోజకవర్గ సమన్వయకర్త ఈరలకప్ప, వైయస్సార్ సిపి నాయకులు తాడేపల్లి క్యాంపు కార్యాలయం లో ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈరలకప్ప, నాయకులను ఆయన ఆత్మీయంగా పలకరించారు. అనంతరం నియోజకవర్గంలో గ్రామస్థాయి నుండి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన నాయకులకు సూచిం చారు. కష్టపడిన నాయకులకు రాబోయే రోజుల్లో పార్టీలో మంచి గుర్తింపు దక్కు తుందని ఆయన నాయకులకు సూచించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప, ముస్లిం ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీం బేగ్, మండల కన్వీనర్ రామిరెడ్డి, ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు జమ్మాని పల్లి మూర్తి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి జీబీ శివకుమార్, జిల్లా అధికార ప్రతినిధి ఆనంద రంగారెడ్డి,, నాయకులు కురుబ శేషాద్రి, టీడీపల్లి రంగనాథ్,నాగభూషన్ రెడ్డి, వైసీ బాలకృష్ణ రెడ్డి, ఎంపీటీసీ జయరాం రెడ్డి, నరేష్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, రవి ప్రకాష్ రెడ్డి, నరసింహ, లక్ష్మి నారాయణ, గోపి, ధను, నగేష్, పాల్గొన్నారు.

# జాతీయ నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం తనఖీ



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్**

అంగనవాడి కేంద్రములనందు, పాఠశాల మరియు కళాశాలలో ఫిబ్రవరి 10.వ తేదీన పాఠశాలకు రాని వారికి ఫిబ్రవరి 17.వ తేదీ నులి పురుగులు నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు మింగించడం జరిగినది. ఈకార్యక్రమము జరిగింది, లేనిది, మాత్రలు మింగినపుడు ఎవరికైనా అస్వతకు గురి అయినార ని శ్రీ సత్య సాయి జిల్లా ఎన్సిడి,ఆర్ బి ఎస్ కే ప్రోగ్రాం అధికారి డాక్టర్ నివేదిత అంగనవాడి కేంద్రము, పాఠశాల ప్రశాంతిగ్రామ్ నందలి ప్రవేటు పాఠశాల, కేజీబీవీ మంగళకర జూనియర్ కళాశాలలను బుధవారం సందర్శించి విచారించారు. పిల్లలు ఆరోగ్యవంతమైన జీవనం కోసం నులి పురుగుల నిర్మూలన ఎంతో అవసరమని, పిల్లలు రక్త హీనత,పోషకాహార లోపం,శారీరక మానసిక ఎదుగుదల లోపాలు నివారించవచ్చునని తెలియపరచి వడదెబ్బ గురించి ప్రజలలో అవగాహన ఉండాలని తెలియజేశారు. వీలయినంత వరకు ప్రయాణాలు కానీ, పనులు కానీ ఉదయం 10 గంటలలోపు మధ్యాహ్నం 3 గంటల తరువాత ఉండేటట్లు చూచుకోవాలని,కాటన్ దుస్తులు దరించాలని, ప్రయాణంలో చెప్పులు, గొడుగు,నీరు తప్పని సరి తీసుకెళ్లాలని, తరచూ నీరు, ఓ ఆర్ ఎస్ ద్రావణం తీసుకోవాలని, రోడ్ల మీద అమ్మే చల్లని,రంగు పానీయాలు,కలుషిత ఆహారం తీసుకోరాదని, తాజా కూరగాయలని ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలని,నీరు, పళ్ల రసాలు,కొబ్బరి నీళ్ళు ఎక్కువగా తీసుకోవాలని, భోజనం మితంగా తీసుకోవాలని, ఎవరైనా అస్వస్థకు గురి అయితే వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లాలని, పౌష్టి కాఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలని, పరిసరాల పరిశుభ్రత గురించి తెలియ పరచి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని కోరడమైనది. ఈ కార్యక్రమములో వైద్యాధికార్లు డాక్టర్ జ్యోత్స్న, డాక్టర్ మునీచంద్రిక, సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, సూపర్ వైజర్, చంద్రకళ, ఎం ఎల్ హెచ్ పి అపర్ణ ఆశా కార్యకర్తలు శంకరమ్మ, అమృత పాల్గొన్నారు.

# సజావుగా పదవ తరగతి పరీక్షలు

### పరీక్ష కేంద్రాలలో అందుబాటు లో అత్యవసర వైద్య సేవలు ఏర్పాట్లు



**పదవ తరగతి పరీక్షలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం నగరంలో కమ్మ భవన్ సమీపంలోని శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో ఏ, బి పదవ తరగతి పరీక్ష సెంటర్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలను ఎలాంటి ఇబ్బంది లేకుండా జాగ్రత్తగా నిర్వహించాలని, విద్యార్థులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు ఉండాలన్నారు. జిల్లాలో 135 పరీక్ష కేంద్రాలలో ఈరోజు జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్ష లకు 30,862 గాను 30,537 మంది హాజరు కావడం జరిగిందని, 325 మంది గైర్హాజర్ కావడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రవేట్ విద్యార్థులు 32 మందివిద్యార్థులకు గాను 15 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, 17 మంది గైర్హాజర్ అయ్యారని తెలిపారు.జిల్లాలో పదవ తరగతి పరీక్షలకు గాను 135 మంది చీఫ్ సూపరింటెండెంట్ల ను,30 సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులను , 07 ఫ్లైయింగ్ స్క్వాడ్ సభ్యులను,1403 ఇన్విజిలేటర్లు ను ఏర్పాటు చేయడం జరిగిందని, బుధవారం జిల్లా మొత్తం 53 పరీక్షా కేంద్రాలను సందర్శన, తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు. వేసవి కాలం ను దృష్టి ఉంచుకుని విద్యార్థులకు తాగునీటి వసతి తో పాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్ అందు బాటులో ఉంచి వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అలాగే పరీక్షా కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని, కాపీయింగ్ కు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోను కాకుండా పరీక్షలు రాస్తే మంచి ఫలితాలను సాధించవచ్చునని సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు డి. ఈ.ఓ ప్రసాద్ బాబు, అనంతపురం రూరల్ తాసిల్దార్ హరి బాబు పాల్గొన్నారు.

# మహిళా మేలుకో.. 'శక్తి' యాప్ ఉంచుకో...

- జిల్లాలో శక్తి యాప్.. శక్తి టీమ్స్ తో భరోసా..
- మహిళా రక్షణ కవచాలివే అంటున్న జిల్లా ఎస్పీ రత్న..
- జిల్లా వ్యాప్తంగా ముగిసిన మహిళా చైతన్య సదస్సులు..
- జిల్లా ఎస్పీ రత్న కృషిపై మహిళల ప్రశంసలు..

**శ్రీ సత్య సాయి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ :** 'ఆధునిక మహిళ చరిత్రను తిరగరాస్తుంది' ఈ వాక్యాన్ని అక్షరాల నమ్మారు శ్రీ సత్య సాయి జిల్లాఎస్పీ వి. రత్న. అందుకే రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్ఫూర్తితో శక్తి యాప్, శక్తి టీమ్స్ ద్వారా మహిళలు, గృహిణులు, ఉద్యోగినులు, విద్యార్థినులకు వీటి ద్వారా సరికొత్త శక్తిని, భరోసాను ఇవ్వాలని సంకల్పించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక రోజున ముఖ్యమంత్రి చంద్రబాబు శక్తి యాప్ ను ఆవిష్కరించారు. ఆపదలో చిక్కుకున్న బాలికలు, మహిళల రక్షణే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్ రూపకల్పన చేసింది.

### సీఎం చంద్రబాబు స్ఫూర్తితో...

ముఖ్యమంత్రి చంద్రబాబు ఆవిష్కరించిన శక్తి యాప్ స్ఫూర్తితో జిల్లా ఎస్పీ రత్న వేలాదిమంది మహిళలకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించేందుకు భారీ అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ ఏడాది మహిళా దినోత్సవ సంబరం ఇంకా మొదలుకాక ముందే.. జిల్లాలోని పుట్టపర్తి మండలం పెడబల్లిలో మహిళల భద్రత - మహిళా చట్టాలపై 2 వేల మంది మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆ తర్వాత పుట్టపర్తిలో 'మహిళా సాధికారత - సవాళ్లు - పరిష్కారాలు' అనే అంశంపై గ్రామీణ మహిళలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, బాలికలకు ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. 50 మంది ఒంటరి మహిళలకు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ సహకారంతో రెండు నెలలకు సరిపడే నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ రెండు సదస్సుల నిర్వహణలో జిల్లా ఎస్పీకి పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ బృందం కీలక పాత్ర పోషించారు. రామగిరిలో 'ఆద్య' పేరిట రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి జిల్లా ఎస్పీ భారీ చైతన్య సదస్సు నిర్వహించారు. అలాగే కదిరి,



హిందూపురం, పెనుగొండ లోను వేలాదిమంది మహిళలు, బాలికలకు అవగాహన సదస్సులు నిర్వహించారు. శ్రీ సత్య సాయి జిల్లాను మహిళా నేరాల రహిత జిల్లాగా మార్చేందుకు జిల్లా ఎస్పీ రత్న చేస్తున్న కృషిపై జిల్లా మహిళా లోకం ప్రశంసల వర్షం కురిపిస్తోంది. ఇటీవల పెనుగొండలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే పరిటాల సునీతతో కలిసి జిల్లా ఎస్పీ రత్న శక్తి యాప్ ను సభకు హాజరైన వందలాది మంది మహిళలచే మొబైల్ ఫోన్లలో స్వయంగా డౌన్లోడ్ చేయించడం విశేషం.





### జిల్లాలో 7 శక్తి బృందాలు...

జిల్లాలో మహిళల రక్షణ, భద్రత కోసం నూతనంగా 7 శక్తి బృందాలను ఏర్పాటు చేసి రంగంలోకి దింపారు జిల్లా ఎస్పీ రత్న. పేర్కొన్నారు. శక్తి (మీ రక్షణ-మా కర్తవ్యం) అనే నినాదంతో రూపొందించిన ద్విచక్ర వాహనాలను ప్రారంభించారు. పావురాలు ఎగురవేసి మహిళా చైతన్యం, స్వేచ్ఛ, భద్రత నినాదంతో శక్తి బృంద సభ్యులు పనిచేయాలని సూచించారు. 24 గంటలు శక్తి టీమ్స్ విధి నిర్వహణలో ఉంటారు. రాష్ట్రంలో మహిళలపై దాడులు, అఘాయిత్యాలు, వేధింపులు లేకుండా చేసేందుకుగాను ప్రత్యేకంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో 'శక్తి టీమ్స్' ను జిల్లాలో ఏర్పాటు చేశామని ఎస్పీ తెలిపారు. ఈ శక్తి టీమ్స్ జిల్లాలోని కళాశాలలు, పార్కులు, ఆర్టీసీ బస్టాండ్లు, ముఖ్య కూడళ్ళను మఫ్టీలో నిఘా వేస్తారన్నారు. మహిళలను వేధించే ఆకతాయిలను గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు చేపడతారన్నారు.

ధర్మవరం, పెనుగొండ, హిందూపురం, పుట్టపర్తి, కదిరి సబ్ డివిజన్లలో 7, బృందాలు విధులు నిర్వర్తిస్తాయి. మహిళా పిఎస్ డీఎస్పీ నోడల్ అధికారిగా ఉన్న ఈ టీమ్స్ లో ఎస్ఐ, ఏఎస్ఐ నేతృత్వంలో ఇద్దరు మహిళా సిబ్బం ది, నలుగురు కానిస్టేబుళ్లు మొత్తం 6 మంది



సభ్యులు ఉంటారు. ఈ బృందాలు మఫ్టీలో విధులు నిర్వహిస్తాయి.

### ఆపదలో అతివలకు శక్తి టీమ్స్.. యాప్ భరోసా...

ఆపద సమయంలో శక్తి యాప్ నకు వచ్చే ఎస్.ఓ.ఎస్.కాల్స్, డయల్ 112/100 కాల్స్ తో సంఘటన స్థలంకు ఈ టీమ్స్ వెళ్తాయి. కాల్ వచ్చిన వెంటనే శక్తి బృందాలు అప్రమత్తమై సకాలంలో సంఘటనా స్థలం చేరుకుంటాయి. మహిళలు, ఉద్యోగినులు, గృహిణులు, విద్యార్థినులు అందరికీ శక్తి యాప్ భరోసా ఇస్తుంది. అత్యవసర సమయాల్లో ఇదే రక్షణ కవచం. ఆపద వచ్చినప్పుడు ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కాలి. వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మహిళలని రక్షిస్తారు. అర్బన్ పరిధిలో అయితే 6 నుంచి 7 నిమిషాలు, గ్రామీణ ప్రాంతాల్లో అయితే పది నిమిషాల లోపే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుంటారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి. వ్యక్తిగత వివరాలు నమోదు చేశాక... ఓటీపీతో అనుసంధానం చేసుకోవాలి. కుటుంబ సభ్యులు, సన్నిహితుల ఫోన్ నెంబర్లు కూడా జోడించాలి.

### ప్రతి మహిళ శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి - వి. రత్న, ఎస్పీ

శక్తి యాప్ ను ప్రతి మహిళ, బాలిక తన ఆండ్రాయిడ్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకోవాలి. ఆపద సమయంలో మీ సమాచారం పోలీసులకు చేరుతుంది. ఎస్ ఓ ఎస్ బటన్ నొక్కినా, లేదా ఫోన్ చేతిలో పట్టుకొని గాలిలో ఊపినా వెంటనే మీరు ఆపదలో ఉన్న లోకేషన్ పోలీస్ కంట్రోల్ రూమ్ కు చేరుతుంది. జియో లోకేషన్ ట్రాకింగ్ ద్వారా గుర్తించి వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని మహిళలను శక్తి టీమ్స్ రక్షిస్తాయి. సమీప పోలీస్ స్టేషన్, హెల్ప్ లైన్ వివరాలు శక్తి యాప్లో నిక్షిప్తమై ఉంటాయి.

## చికిత్స పొందుతూ విద్యార్థిని మృతి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అత్యవసర వైద్య విభాగంలో చికిత్స పొందుతూ మైథిలి అనే విద్యార్థిని మృతి చెందింది. ఈనెల 10వ తేదీన సూపర్ వాస్మోల్ తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన ఆమె చికిత్స పొందుతూ బుధవారం ఉదయం మృతి చెందింది. తన బంధువుల ఇంటిలో ఉప్పరపల్లిలో ఈనెల 10వ తేదీన సూపర్ వాసుమూల్ తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. దీంతో గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య సేవలు అందిం చారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు.

## నిరూపయోగంగా ఉన్న హంద్రీనీవా పంపు హౌస్

- పరిశీలించిన జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు హరి, జిల్లా కమిటీ సభ్యులు సోమ కుమార్ రెడ్డి

మడకశిర మేజర్ న్యూస్ : గొల్లపల్లి రిజర్వాయర్ నుండి మడకశిర బ్రాంచి కెనాల్ కాలువ ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువులకు నీటిని అందించాలని జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు హరి ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక పట్టణం పరిధిలోని హంద్రీనీవా కాలువ వద్ద నిరుపయోగంగా ఉన్న పంప్ హౌస్ ను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, . 2016లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన గొల్లపల్లి రిజర్వాయర్ ద్వారా మడకశిర కు బ్రాంచి కెనాల్ ఏర్పాటు చేసి, సాగు, త్రాగు నీరు కోసం చెరువులకు నీటిని సరఫరా చేస్తామని, అప్పటి తెదేపా ప్రభుత్వం, వైయస్సార్సీపి ప్రభుత్వాలు చెప్పినప్పటికీ, అరకొరగా రెండు సార్లు మాత్రమే బ్రాంచి కెనాల్ ద్వారా చెరువుకు నీటిని వదిలారన్నారు.. అతీ తక్కువ వర్షం పై ఆధారా పడి పంటలు పండిస్తున్న రైతులకు, హంద్రీ నీవా మడకశిర బ్రాంచి కెనాల్ పూర్తి చేస్తే రైతులకు కాస్త ఊరటగా ఉంటుందన్నారు.. కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రుణ మాఫీ చేసే ప్రభుత్వాలు , రైతులకు ఉపయోగపడే, వందల కోట్లు ఖర్చు తో పూర్తి ఆయ్యే మడకశిర బ్రాంచి కెనాల్ ను మాత్రంం పూర్తి చేయడంంమరిచారన్నారు. హంద్రీనీవా కాలువను పునరుద్ధరించి రైతులను,పాడిపరిశ్రమను ఆదుకోవాలని



అదేవిధంగ్గా నిరూపయోగంగా వున్న పుంపు హౌస్ లను ఉపయోగం లోకి తీసుకొని రావాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం తరపున రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు హరి ప్రభుత్వానికి జిల్లాకమిటి సభ్యులు సోమకుమార్, వేమారెడ్డి , రంగనాథ్ పాల్గొన్నారు.



## ఆర్ఎస్పి 85వ ఆవిర్భావ దినోత్సవం

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలోని ఆర్ఎస్పి 85 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెచ్చిన సవరణ చట్టాన్ని రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. ధర్మవరం నగరంలోని శారద నగర్ బేధా బుడగ జంగం కాలనీలో రేవలేషనరీ సోషలిస్ట్ పార్టీ 85వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. అనంతరం రెవలేషనరి సోషలిస్ట్ పార్టీ ధర్మవరం మండల మండల కన్వీనర్ దాసరి నరసింహులు మరియు పిఎస్యు ప్రగతి శీల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంజుల నరేంద్ర మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశంలో లేనన్ని కులాలు, మతాలు భారతదేశంలో వున్నాయన్నారు. ఇలాంటి దేశంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ లాంటి మతోన్మాదపార్టీ లు దేశంలో ప్రజల యొక్క ఐక్యతను దెబ్బతేసే విధంగా ప్రజల మధ్య చిచ్చు పెట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో దేశంలో మత సమారష్యాన్ని, సమగ్రతను, సౌభ్రాతృత్వాన్ని కాపాడుకోవాలంటే బిజెపి ప్రభుత్వం తెచ్చిన పురసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్నారు. అదేవిధంగా దేశంలో ఆర్ఎస్పీ పార్టీ గత 56 సంవత్సరాలుగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహిస్తూ ప్రజల సమస్యల పై పోరాడుతుందన్నారు. భవిష్యత్తులో ప్రజల సమస్యల పైన నిరుద్యోగ సమస్యల పైన రాజీలను పోరాటాలలో ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వినయ్ కుమార్, ఈబుధి కుల్లాయప్ప, ఆర్ఎస్పి పార్టీ నాయకులు రాందాస్, చంద్ర, బయన్న, మరియు ఆర్ఎస్పి పార్టీ అనుబంధ విద్యార్థి సంఘం పిఎస్యు నాయకులు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశానికి విశేష సేవలు అందించడం గర్వించదగ్గ విషయం

### – ఆదర్శ సేవా సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి



ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : సాంకేతిక వైఫల్యాలను జయిస్తూ అంతరిక్షం నుండి భూమికి దిగివచ్చిన భారత సంతతికి చెందిన సునీత విలియమ్స్ సేవలు అనన్యమైనవని ఆదర్శ సేవా సంఘం అధ్యక్షులు కృష్ణమూర్తి, గౌరవాధ్యక్షులు చెన్నం సూర్య ప్రకాష్, కార్యదర్శి గుద్దుటి నాగార్జున, సభ్యులు నాగభూషణ, మారుతి, సూర్య, నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు ఆదర్శ పార్కులో సునీత విలియమ్స్ భూమికి చేరడంలో వారి కృషికి అభినందన తెలుపుతూ వారి సేవలను కొనియాడారు. అనంతరం వారు మాట్లాడుతూ 9 నెలలుగా అంతరిక్షంలో ధైర్యంగా ఉంటూ తిరిగి భూమికి చేరడం గర్వకారణం అని తెలిపారు. మహిళలు ఒంటరిగా అన్న వాటిని వదిలి సునీత విలియమ్స్ ను స్ఫూర్తిగా తీసుకొని సమాజంలో, కుటుంబంలో ముందడుగు వేయాలని తెలిపారు. 9 నెలలుగా కుటుంబానికి దేశానికి దూరంగా ఉంటూ తాను అనుకున్న లక్ష్యాన్ని చేదించడంలో ఉన్నటువంటి ధైర్య సాహసం మరుపు రానిదని తెలిపారు. మనో నిబ్బరం, సాహసము, ధైర్యం ఉన్న సునీత విలియమ్స్ చేసిన దాన్ని దృష్టిలో ఉంచుకొని మహిళలు మరింత అభివృద్ధి పథములో నడవాలని తెలిపారు.

## భూమి హక్కును సవరించండి

### రెవిన్యూ మంత్రికి విజ్ఞప్తి చేసిన ప్రభుత్వ విప్ కాలవ



రాయదుర్గం, మేజర్ న్యూస్: రాయదుర్గం నియోజకవర్గం డి హీరేహాళ్ మండలం మలపనగుడి గ్రామ రైతుల సొంత భూములు అటవీభూములుగా రెవిన్యూ రికార్డులో జరిగిన మార్పుల పొరపాటును సరిదిద్దాలని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి సత్యప్రసాద్ ను ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు కోరారు. అసెంబ్లీ భవనంలోని మంత్రి ఛాంబర్లో బుధవారం మంత్రికి కాలవ వినతిపత్రం సమర్పించారు. మలపనగుడి గ్రామ పరిధిలోని పలువురు రైతుల భూములు జగన్ హయాంలో జరిగిన రీ సర్వే తరువాత ఉమ్మడి ఎల్ పి నెంబర్లో పొరపాటున అటవిభూమిగా రికార్డ్ లో పేర్కొనడం జరిగిందన్నారు. భూ రికార్డులో సదరు భూమి వివరాలు రైతుల పేరుతో సవరించాలని కోరారు. కాలవ విజ్ఞప్తిపై మంత్రి వెంటనే స్పందిస్తూ... భూ సర్వే మరియు రెవిన్యూ ల్యాండ్ రికార్డ్స్ సంచాలకులు ప్రభాకర్ రెడ్డికి సవరణపై వెంటనే చర్య తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులుతో పాటు డి హీరెహాల్ మండల నాయకులు హనుమంత రెడ్డి, కాదలూరు మోహన రెడ్డి మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

## ఏప్రిల్ 8 అనంతలో ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

### – సిపిఐ, రైతు సంఘం నాయకుల పిలుపు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఏప్రిల్ 8 అనంతలో ఉధ్యాన రైతుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలనిసిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్, రైతు సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కాటమయ్య,జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి సీ .మల్లికార్జున పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సి పి ఐ పార్టీ కార్యాలయంలో ఏపీ రైతు సంఘం సమీక్ష సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు చెన్నప్ప అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్,సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కాటమయ్య,జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు గోవింద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అఖిల భారత కిసాన్సభ (ఎఐకెఎస్) 30వ జాతీయ మహాసభలు 2025 ఏప్రియల్ 15, 16, 17 తేదీలలో తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో అఖిల భారత కిసాన్సభ (ఎఐకెఎస్) 30వ జాతీయ మహాసభలు 2025 ఏప్రియల్ 15, 16, 17 తేదీలలో తమిళనాడు రాష్ట్రం నాగపట్నంలో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ మహాసభల గౌరవార్థం ఏప్రియల్ 8న అనంతపురంలో ఉద్యాన రైతుల రాష్ట్ర సదస్సును నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం
రాయలసీమ ప్రాంతాన్ని హార్టికల్చర్ హాబ్ ప్రకటించిందన్నారు. వెనుకబడిన, కరువు పీడత ప్రాంతంగా ఉన్న ఉమ్మడి అనంతపురంజిల్లాలో మామిడి, ఆరటి, కూరగాయలు, పూలు తదితర పంటలకు కేంద్రంగా ఉన్నది. రాష్ట్రంలో ఉద్యాన పంటలకు అనువైన భూములు, కష్టపడి పండించే రైతులు ఉన్నా సాగునీటి వనరులు కరువయ్యా అన్నారు. పండించిన పంటలకు మద్దతు ధరలు లేదన్నారు. 90శాతం వరకు సబ్సిడీతో మైక్రో ఇరిగేషన్ పథకాలు అందించేందుకు ప్రభుత్వ ప్రోత్సాహం ఉన్నా కరువు సీమలో జలసిరి పథకం ద్వారా అవసరమైన రైతులందరికీ 800 అడుగుల వరకు ఉచితంగా బోర్లు వెయ్యాలని తెలిపారు.
రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యాన రైతుల సమస్యలను చర్చించేందుకు అన్ని జిల్లాలనుండి రైతులు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. సమస్యల పరిష్కారం దిశగా సదస్సులో తీర్మానించే అంశాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తేవాల్సి ఉన్నది. అందుకోసం ఏప్రియల్ 8 న అనంతపురంలో, సదస్సులో రైతాంగం పెద్దసంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం నాయకులు వన్నారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, రామకృష్ణ, నారాయణస్వామి, బండి రామకృష్ణ, వెంకట్రాముడు, నరసింహులు, చలపతి, వెంకట రాముడు, సనప రామకృష్ణ, టి. రామాంజనేయులు, రాము, అంజి పాల్గొన్నారు.

## లిక్కర్ గోదాముల్లో పనిచేసే హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

### – హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వి.కె కృష్ణుడు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ప్రభుత్వ లిక్కర్ గోదాముల్లో పనిచేసే హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగాలుగా గుర్తించాలని జిల్లా హమాలి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి. కె. కృష్ణుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. బుధవారం ఐఎంఎఫ్ఎల్ లిక్కర్ గోదాములో జరిగిన సర్వసభ్య సమావేశంలో కార్మికులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ లిక్కర్ గోదాముల్లో పనిచేసే హమాలీలు ధీర్ఘకాలంగా చాలా తక్కువ కూలీ తో పని చేస్తున్నారని లోడింగ్, అన్ లోడింగ్ కూలి రెట్లు పెంచాలని ప్రభుత్వాన్ని అనేక దఫాలుగా కోరడం జరిగిందన్నారు. ఇక్కడ పనిచేసే కార్మికులకు డ్రస్ కోడ్ పెట్టాలని వాటిని ప్రభుత్వమే సరఫరా చేయాలని కృష్ణుడు ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. కార్మీకులచే పని అధికంగా చేయించుకొని తక్కువ కూలి చెల్లించడం అన్యాయమని దశల వారిగా ఆందోళనకు శ్రీకారం చుట్టాలని ఆయన పిలుపునిచ్చారు.
ఎఐటియుసి జిల్లా శిక్షణా తరగతులను జయప్రద చేయండి మార్చి 22,23 తేదీల్లో జరిగే జిల్లా స్థాయి శిక్షణా తరగతులను జయప్రదం చేయాలనిఐఎంఎఫ్ఎల్ లిక్కర్ గోడౌన్ హమాలీలను కృష్ణుడు కోరారు. ఈ నెల 22-23న జరిగే జిల్లా ఎఐటియుసి శిక్షణా తరగతులకు చాలా ప్రాధాన్యత వుందని కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాల పై పోరాట పటిమ ఎలా వుండాలని వాటిపై శిక్షణ ఉంటుందని తప్పకుండ హాజరు కావాలని వి.కె.కృష్ణుడు కోరారు. ఈ సమావేశంలో యూనియన్ నాయకులు రాంబాబు, వెంకటేశులు, ఆది తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు ఇఫ్తార్ విందు

పామిడి, మేజర్ న్యూస్ : పట్టణంలోని షాదీఖానాలో ముస్లిం మైనార్టీలకు బుధవారం గుంతకల్లు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు టీడీపీ మండల ఇంఛార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆయనే స్వయంగా వడ్డించారు. వారితో కలిసి భోజనం చేశారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా రంజాన్ మాసంలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తారన్నారు. అలాంటి ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం ఎంతో సంతోషాన్ని కల్గించిందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర



కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభాకర్ చౌదరి, మున్సిపల్ మాజీ చైర్మన్ గౌస్ పీరా , ఎంపీటీసీ మాజీ సభ్యులు జింకల సంజీవకుమార్, మాజీ కౌన్సిలర్ చెన్నవరం మహబూబ్ బాషా, టీడీపీ ముస్లిం మైనార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ రఫీ, విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, మస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షులు కొట్టం మాలిక్ బాషా, నాయకులు హమాలీ గోపాల్, వెంకటరమణ, షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల నూతన కమిటీ ఎన్నిక

### – అధ్యక్షుడిగా భూలోకం లక్ష్మీపతి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల వర్కింగ్ జర్నలిస్టుల నూతన కమిటీ బుధవారం పాత్రికేయులు కలిసి ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా భూలోకం లక్ష్మీపతి బాబును (ఆంధ్రప్రభ) ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా శివ శంకర్ రెడ్డి, గౌరవ అధ్యక్షుడుగా కే శ్రీనివాసులు, తదితర వర్కింగ్ జర్నలిస్టు లను కమిటీ సభ్య లుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమం కొరకు కృషి చేస్తారని. వారి అభివృద్ధి కొరకు నిరంతరం పాటు పడుతానని, సమస్యల పరిష్కార కృషి చేస్తానన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల పాల్గొన్నారు.



## తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

### – బీసీ సంఘ నాయకులు డిమాండ్

పామిడి, మేజర్ న్యూస్ : రామగిరి ఎస్ఐ సుధాకర్ యాదవ్పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పా లని బీసీ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక అటవీశాఖ విశ్రాంతి భవ నంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ ఐక్యవేదిక నాయకుడు అశ్వర్ధ మాట్లాడారు. విధి నిర్వహణలో ఎంతో నిజాయితీగా పనిచేస్తున్న ఎస్ఐ సుధాకర్ యాదవ్ శాంతిభద్రతల దృష్ట్యా విధులు నిర్వహిస్తున్న తరుణంలో అగ్రకుల అహంకారంతో దూషించడం తగదన్నారు. తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పకపోతే బీసీ సంఘాల నేతృత్వంలో బీసీలు ఏకమై ఇంటిని ముట్ట డిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా తోపుదుర్తి ప్రకాశ్ రెడ్డి ని పర్యటనలను అడ్డుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ యాదవ్, పక్కీరప్ప, శేఖర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అనంతపురం డివిజన్ ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ సభ్యులుగా బండారు కుళ్ళాయప్ప

### – నియామక పత్రం అందజేసిన ఆర్డిఓ కేశవ నాయుడు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రెవిన్యూ డివిజన్ ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులుగా దళిత నాయకుడు బండారు కుళ్లాయప్ప నియమితులయ్యారు. ఈ మేరకు అనంతపురం ఆర్డీవో కేశవ నాయుడు బుధవారం తన ఛాంబర్లో బండారు కుళ్లాయప్పకు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారు కుళ్లాయప్ప మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల ప్రజల సమస్యల పరిష్కారం కోసం, ఈ వర్గాల ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి తనకు ఈ కమిటీ సభ్యులుగా అవకాశమిచ్చిన ఆర్డీవో కేశవ నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవతంగా నిర్వహించి ఎస్సీ ,ఎస్టీల కోసం నిరంతరం సమస్యల కోసం కృషి చేస్తానని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ సమర్థవంతంగా అమలు చేయడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## సజావుగా పదవ తరగతి పరీక్షలు...

### ఎంఈఓ నరసింహారాజు

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలో పదవ తరగతి పరీక్షలు సజావుగా జరుగుతున్నట్లు ఎంఈఓ నరసింహారాజు తెలియజేశారు.పరీక్షలకు 568 విద్యార్థులు హాజరయ్యారు.ఇద్దరు విద్యార్థులు గైర్హాజరయ్యారు.పరీక్షా కేంద్రాలను శింగనమల మండల ఎంఈఓలు ఇద్దరు తనీఖీ చేసి విద్యార్థుల కోసం పరీక్షా కేంద్రాల వద్ద అత్యవసర వైద్య సేవలు ఏర్పాటు చేయించినట్లు తెలియజేశారు.ఎంఈఓ నరసింహారాజు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 292 మంది విద్యార్థులలో 291 మంది హాజరయ్యారని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 131 మంది విద్యార్థులు,కేజీబీవీ పాఠశాలలో 140 మంది విద్యార్థులలో 139 మంది హాజరైనట్లు తెలియజేశారు.

ఇద్దరు విద్యార్థులు గైర్హాజర్ అయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీస్ బందో బస్తు ఎర్పాటు చేసినట్లు సీఐ కౌలుట్లయ్య,ఎస్సై విజయ్ కుమార్ తెలియజేశారు.పరీక్ష కేంద్రాల వద్ద ఎటువంటి సమస్య లేకుండా ఎఎస్ఐ చితంబరయ్య పోలీస్ సిబ్బందితో బందోబస్తు చేపట్టారు.టెన్త్ విద్యార్థులకు ఎటువంటి సమస్యలు లేకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచామని తెలియజేశారు.




### ప్రజల దాహార్తిని తీర్చేందుకు..

## బీజేపీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

పరిగి మేజర్ న్యూస్:వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు దివ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత కర్ణాటక హైకోర్టు అడ్వకేట్ పరిగి వేణుగోపాల్ రావు అన్నారు. మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దగ్గర బీజేపీ పరిగి నాయకులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. అనంతరం పరిగి వేణుగోపాలరావు మాట్లాడుతూ ఎండలు మండిపోతున్నాయి చాలాచోట్ల 40 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు మంట పెడుతున్నాయి. దీంతో బయటకు రావాలంటే భయపడాల్సి వస్తోంది. తప్పని సరి పరిస్థితుల్లో బయటకు వచ్చినా దాహం దాహం అంటూ గొంతు ఎండిపోతుంటోంది. అయితే అలాంటి వారి దాహం తీర్చడానికి చలివేంద్రాలు ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉంది. ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు గర్భిణీ స్త్రీలు ప్రజలు వచ్చిన తరువాత.. ఈ వేసవి తాపంతో చుక్క నీటి కోసం అల్లాడి పోవడం కాయం. కాసిన్ని నీళ్లు దొరికితే బాగున్ను అని కోరుకుంటాం.. అలాంటి వారికి ఎక్కడైనా చలివేంద్రం కనిపిస్తే.. మనసు తేలికపడుతుంది. అక్కడ దొరికే నీటితో గొంతు తడుపుకుంటే కాస్త రిలాక్స్ అనిపిస్తుంది. లేదంటే సొమ్మసిల్లి



పడిపోతామోమే అనే భయం వెంటాడుతుంది. అందుకే వేసవిలో మన దాహం తీర్చుందుకు ఎక్కడికక్కడ ప్రతి ఒక్కరూ చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే వేసవికాలంలో ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి శివ 108 మూర్తి గంగాధర పంచాయతీ కార్యదర్శి నారాయణ గురుప్రసాద్ శ్రీనివాసులు ఎంపీటీసీ చంద్ర ఎల్ ప్రసాద్ రమిద యశోద నాగరాజు సుబ్రమణ్యం నారాయణప్ప తదితరులు పాల్గొన్నారు.

## గోరవనహాల్లిలో ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం

పరిగి మేజర్ న్యూస్: పరిగి మండలం గోరవనహళ్లి గ్రామంలో ఎన్టీఆర్ సుజల స్రవంతి మినరల్ వాటర్ ప్లాంట్ కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం కూటమి ప్రభుత్వం పరిగి మండలం నాయకులు ప్రధాన కార్యదర్శి కాపు చెట్ల సంజీవరాయప్ప అధ్యక్షతన పలువురు టిడిపి నాయకులు పాల్గొని ప్రారంభించారు అనంతరం ప్రధాన కార్యదర్శి కాపుసెట్ల సంజీవరాయప్ప మాట్లాడుతూ మండలంలో గ్రామాలకు ఎన్టీఆర్ సుజల స్రవంతి ద్వారా త్రాగునీరు అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం, అట్లాగే గ్రామాలను కూటమి ప్రభుత్వం ద్వారా గ్రామాలను అభివృద్ధి పరచడం, సిసి రోడ్లను వేయడం జరిగింది. ప్రజలకు ఎండాకాలంలో తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టడం జరిగింది. 2014 నుంచి 2019 వరకు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాష్ట్రంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పరిచి పరిశ్రమలను తీసుకురావడం జరిగిందని 2024 సంవత్సరం సార్వత్రిక ఎన్నికలలో అభివృద్ధి చేసే కూటమి ప్రభుత్వాన్ని ఎన్నుకొని 164 సీట్లు ప్రజలు, ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని అర్హత కలిగిన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు



గ్రామాలలో పంచాయతీలను అభివృద్ధి పరచడం పరిశ్రమలను స్థాపించడం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం కూటమి ప్రభుత్వం ద్వారా మంచి పరిపాలన చేస్తామని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ఎస్ ఎన్ గోవింద్ రెడ్డి మారుతి ప్రసాద్ ప్రవీణ్ రెడ్డి విట్టపల్లి నాగరాజు రఘు నాగభూషణ దేవరాజు కాపు సెట్ల సంజీవరాయప్ప, అశ్వతప్ప బాలు చంద్రశేఖర్ నంజుండగౌడ తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పేరులో పోషణమేళా కార్యక్రమం

కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలంలోని ఇప్పేరు గ్రామపంచాయతీ నందు బుధవారం ఇన్స్టిట్యూట్ గ్లోబల్ డెవలప్మెంట్ న్యూఢిల్లీ వారి ఆధ్వర్యంలో ఐటీసీ వారి సహకారంతో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా పోషణమేల ప్రోగ్రాములు నిర్వహించారు, ఈ సందర్భంగా ఐజిడి డిస్టిక్ కోఆర్డినేటర్ ఎం దురగయ్య మాట్లాడుతూ.. ఈ పోషణ మేళా కార్యక్రమం 12 గ్రామాలలో ఈనెల 12 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు జరుపుతున్నామని తెలిపారు. ఈ పోషణ మేళా ల కు 300 మంది పురుషులు, పిల్లలు పాల్గొని, ఎత్తు, బరువు కొలతలు చెక్ చేసుకుని, మరి కొన్ని ఆటలు గేమ్స్ ద్వారా బహుమతులు పొందినరు పోష్టిక ఆహారం గురించి క్విజ్ కండక్ట్ చేసినారు, గెలిసినవరికి ప్రైజెస్, న్యూట్రిషన్ కిట్స్ డిస్ట్రిబ్యూషన్ చేసినారు. 5 స్టాల్స్ ఏర్పాటు చేసి, మొదటి స్టాల్ లో ఎత్తు బరువు కొలతలు తెల్పిన్నారు.రెండవ స్టాల్ లో మంచి వంట పద్ధతులు, మంచి ఆహార పద్ధతులు, రింగ్ గేమ్, వీల్ గేమ్ స్నేక్ లాడర్ గేమ్, రింగ్ గేమ్, వీల్ గేమ్, స్నేక్ లడర్ గేమ్ అది. సూక్ష్మ పోష్టిక ఆహారం పైన అయోడిన్ డిఫిషన్సీ వలన కలుగు అనారోగ్య ల గురించి. మంచి ఆహారపు అలవాట్ల గురించి తెల్పినారు అందులో భాగంగా సూక్మ పోష్టిక ఆహారం గురించి అవగాహన,ఫుడ్ పిరమిడ్, అవగాహనా కల్పించినట్లు తెలిపారు, గర్భిణీ స్రీలు, బాలింతలు, ఎదిగే పిల్లలు సూక్ష్మ పోస్టికహారం బాగా తీసుకోవాలి అని రక్త హీనత వున్నా వారు అయోడిన్ వాడకం వలన ఎంతో ఉపయోగం



ఉందని, పిల్లలు తెలివైన వారు పుట్టుతారుఅని., అంగ వైకల్యం రాకుండా ఉండాలంటే అయోడిన్ సాల్ట్, సూక్ష్మ పోస్టిక ఆహరం బాగా తీసుకోవాలని తెల్పినా రు . ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీపారిజాత నిరమల ఆశా రోజా ,ఎంపీటీసీ రమేష్ సుదర్శన్ రెడ్డి, మహమ్మద్, పోతులయ్య, రహేన, రమణమ్మ పాల్గొన్నారు.



## షాదీమహల్‌కు స్థలం కేటాయించండి

రాయదుర్గం, మేజర్ న్యూస్: వివాహాది శుభకార్యాలు చేయాలంటే ఇళ్ల వద్ద స్థలం లేక ఇబ్బందులు పడుతున్నామని , గ్రామంలోని మస్జిద్ పక్కన ఉన్న ప్రభుత్వ స్థలంలో షాదీమహల్ ఏర్పాటుకు స్థలం కేటాయించాలని మండలంలోని జుంజురాంపల్లి గ్రామానికి చెందిన ముస్లిం సోదరులు బుధవారం డిప్యూటీ తహసీల్దార్ సురేష్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివాహాలు, చిన్నచిన్న శుభకార్యాలు చేయాలంటే ఇళ్ల ముంగిట స్థలం చాలడం లేదన్నారు. అందుకని పంక్షన్ హాలు నిర్మించడానికి స్థలం చూపాలని తహసీల్దార్ కు విన్నవించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ పీరా, నలిరసూల్, జిలాన్, ఖలీల్, జాఫర్, దాదాపీర్, ఇస్మాయిల్, రఫీ, హుసేన్ సాబ్, రసూల్ ఖాన్ తో పాటు కె. లక్ష్మణ్ణ. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మామిడి తోటలలో సస్యరక్షణ చర్యలు



పుట్టపర్తి. మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా మామిడి రైతులు తగు యాజమాన్య చర్యలు చేపట్టినట్లయితే చీడపీడల నుంచి పంటను కాపాడి మంచి దిగుబడులు సాధించవచ్చునని జిల్లా ఉద్యానవనాధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. ప్రస్తుతం పిందే దశలో ఉన్న తోటలలో పిందెలు రాలటం అధికంగా ఉంటుందని, ఇందుకు కారణం రసం పీల్చే పురుగులు,లద్దె పురుగులు, హార్మోన్ల లోపము (లేదా) ప్రధాన సూక్ష్మ పోషకాల లోపము,నీటి తడులు తగినంతగా ఉండకపోవడం వలన జరుగుతుందని, వీటిని అధిగమించడానికి క్రింది చర్యలు పాటించాలని తెలిపారు. ప్లాను ఫిక్స్ 3ఎంఎల్ 10 లీటర్ల నీటికి(లేదా) సాలిసిలిక్ యాసిడ్ 1 గ్రామ్ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. సూక్ష్మ ధాతువుల మిశ్రమం ఒక గ్రాము13:0:45,ఐదు గ్రాములుంఇమామెక్టిన్ బెంజోయేట్ 0.3 గ్రాములు ఒక లీటర్ నుండి కలిపి పిచికారి చేయాలని, పులుసు పురుగు నివారణకు స్పైరో టెట్రమ్యాట్ ఒక మిల్లీలీటరు ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని, నేల స్వభావాన్ని,ఎండ తీవ్రతను బట్టి కాలువల ద్వారా అయితే ఐదు రోజులకు ఒకసారి, డ్రిప్ ద్వారా అయితే రోజు విడిచి రోజు నీటి తడులు ఇవ్వాలన్నారు. పై యాజమాన్య పద్ధతులు పాటించి రైతులు మామిడిలో అధిక దిగుబడులు సాధించాలన్నారు.

## ప్రజలకు తోడుగా, కార్యకర్తలకు అండగా ఉండండి

**శింగనమల వైయస్సార్సీపి నాయకులు భరోసా ఇచ్చిన వైఎస్ జగన్**



శింగనమల, మేజర్ న్యూస్ : వైసీపీ అధ్యక్షులు వైయస్ జగన్ క్యాంపు కార్యాలయంలో బుధవారం మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డిని శింగనమల మండల కేంద్రానికి చెందిన వైఎస్ఆర్ సీపీ నాయకులు ఆలూరు సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో పలువురు నాయకులను మాజీ సీఎం వైయస్ జగన్ కు ఆలూరు సాంబశివారెడ్డి పరిచయం చేశారు. జగనన్నకు పుష్పగుచ్ఛం అందజేసిన శింగనమల మండల మండల కేంద్రానికి చెందిన పలువురు వైఎస్ఆర్ సీపీ నాయకులు తనను కలసిన వారితో ఆప్యాయంగా మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడాలని,ప్రజలకు తోడుగా, కార్యకర్తలకు అండగా నిలవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు శింగనమల మండల కో-ఆప్షన్ సభ్యులు మర్తాడు అలీభాష , మాజీ యూత్ కన్వీనర్ జెల్లి శ్రీనివాసులు యాదవ్, మత్స్యకార సంఘం అధ్యక్షులు బెస్త వెంకటనారాయణ, జిల్లా యువజన విభాగ కార్యదర్శి కొప్పెర్ల నాగవర్ధన్ రెడ్డి, మాజీ యూత్ కన్వీనర్ దిద్దుకుంట భాస్కర్ రెడ్డి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ మహమ్మద్ రఫీ చిట్టి,మైనార్టీ నాయకులు అబ్దుల్లా,బొంకు పక్రుద్దీన్, , ఆటో దాదు, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉచిత నైపుణ్య శిక్షణ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నిహార్ స్కిల్స్ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉచితంగా నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలను కల్పిస్తున్నట్లు అడ్మిషన్ కోఆర్డినేటర్ హరిప్రసాద్ వెల్లడించారు. ఈ సందర్భంగా యువతకు డి డి యు జీకే వై ద్వారా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, జూనియర్ సాఫ్ట్వేర్ వెబ్ డెవలపర్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ అందించడం జరుగుతుందన్నారు. శిక్షణ నాలుగు నెలల పాటు కొనసాగుతుందని తెలిపారు. వారికి ఉచితంగా వసతితో కూడిన భోజన సదుపాయాన్ని కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతి విద్యార్థికి స్పోకెన్ ఇంగ్లీష్, కంప్యూటర్స్, లైఫ్ స్కిల్స్ లో శిక్షణ అందిస్తామన్నారు. ఈనెల 24వ తేదీన ప్రత్యేక బ్యాచ్ ప్రారంభమవుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు హరిప్రసాద్ 90004 87423 నంబర్కు సంప్రదించాలన్నారు.

# వికలాంగత్వం అనేది శరీరానికే కానీ మనసుకు కాదు..

**- నిమిషంలో ఫోటో తీసి సత్తా చాటుతున్న వికలాంగ ఫోటోగ్రాఫర్‌పై స్పెషల్ ఫోకస్...**





**రామగిరి మేజర్ న్యూస్:** నిమిషంలో ఫోటో తీయబడును అని ప్రతి ఒక్క ఫోటో స్టూడియో ముందు బోర్డు ఉంటుంది ఇందులో వింత ఏముంది అనుకుంటున్నారా నిజమేనండి అన్ని అవయవాలు ఉన్నవాళ్లు నిమిషంలో ఫోటో తీసి ఇవ్వగలరు, కానీ అవయవ లోపాన్ని ఎదిరించి, అందరిలో స్ఫూర్తిని నింపుతూ మానసిక వైకల్యం కలిగి ఉన్నా కూడా నిమిషంలో ఫోటో తీసి సత్తా చాటుతున్న ఒక ఫోటోగ్రాఫర్ స్పెషల్ స్టోరీ. వివరాల్లోకి వెళితే సత్య సాయి జిల్లా రామగిరి మండలం రామగిరి గ్రామానికి చెందిన బెస్ట్ శివశంకర్ శారీరక వికలాంగుడు. ఒక రోడ్డు ప్రమాదంలో తన ఎడమ చేయిని పూర్తిగా కోల్పోయాడు డిగ్రీ వరకు చదువుకున్న నిరుద్యోగి. అతనికి భార్య ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. తనకున్న చదువు, కంప్యూటర్ పరిజ్ఞానంతో ఫోటోషాప్ నందు నైపుణ్యం సాధించి పది సంవత్సరాలుగా ఫోటో స్టూడియో నందు ఉపాధి పొందుతున్నాడు. తనకు ఉన్న ఒక చేయి , ఫోటోలు కత్తిరించడానికి ఉపయోగించే కత్తెర సహాయంతోను కంప్యూటర్ ను వాడుతూ ఎంతో నైపుణ్యంగా ఫోటోలు తీయడాన్ని గమనించిన వారు అతన్ని ప్రతిభను అభినందిస్తూ పొగుడుతుంటారు..

అన్ని అవయవాలు ఉండి కూడా బ్రతకడానికి ఇన్నో అష్టకష్టాలు పడే ఎంతోమందికి తనలాంటి వికలాంగులకు ఆదర్శంగా నిలుస్తూ, వికలాంగత్వం అనేది శరీరానికే కాని మనసుకు కాదని నిరూపిస్తున్నాడు. ఫోటోలు మాత్రమే కాకుండా ఇంటర్ నెట్‌లో ఏ అప్లికేషన్ కావాలన్నా ఏ ఉద్యోగానికి అప్లై చేయాలన్నా , స్కూలు , కాలేజీలకు అప్లికేషన్ వేయాలన్న వినిపించే పేరు శివ , కనిపించేది శివచందు స్టూడియో. బెస్త శివ శంకర్ మాట్లాడుతూ అవయవ లోపం ఉందని బాధపడుతూ కూర్చుంటే మనం ఏది సాధించలేమని మానసిక ధైర్యాన్ని కలిగి ఉంటే అవయవలోపాన్ని అధిగమించి మనం కూడా ఎన్నో అద్భుతాలను సాధించవచ్చని ఆయన తెలియజేశారు.

# ప్రజాప్రతినిధుల వినతులపై నిర్లక్ష్యం తగదు

**- ఆరోగ్యశాఖపై ప్రభుత్వ విప్ కాలవ ఆరోపణ**



రాయదుర్గం, మేజర్ న్యూస్: వెనుకపడ్డ ప్రాంతాల సమస్యలపై ప్రజాప్రతినిధులు ఇచ్చే వినతులపై నిర్లక్ష్యం సరికాదని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖకు ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హితవు పలికారు. అసెంబ్లీలో బుధవారం ఆయన రాయదుర్గం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసేవలు, మౌలిక వసతుల కల్పనపై సంబంధిత యంత్రాంగం దృష్టికి ఎన్ని సార్లు తీసుకొచ్చిన స్పందన లేదని ఆరోపించారు. రాయదుర్గం పట్టణంలో పేరుకు పెద్ద ఆస్పత్రి ఉన్నా వైద్య సేవల కోసం పొరుగునున్న బళ్లారికి వెళ్లాల్సి రావడం ఎంతో అవమానంగా ఉందని ఆవేదన వ్యక్తపరిచారు. గత టిడిపి ప్రభుత్వంలోనే రాయదుర్గం ప్రాంతం పై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్ద మనసుతో 2018లో 30 పడకల ఆస్పత్రిని ఒకేసారి వంద పడకలకు పెంచుతూ ఆదేశాలు జారీ చేశారన్నారు. అప్పటి వైద్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాసులు సహకారంతో కొత్త భవనాలు, మౌలిక వసతుల కల్పన జరిగినా వైద్యుల పోస్టుల భర్తీలో నేటికి జాప్యం కొనసాగుతోందన్నారు. 22 మంది వైద్యుల పోస్టులు మంజూరైన....14 పోస్టులు నేటికి భర్తీ చేయలేదన్నారు. 8 మందిలో ఇద్దరు అనధికార సెలవుపై వెళ్ళాగా, ఒకరు సస్పెండ్ అయ్యారని, మరొకరు దీర్ఘకాల సెలవులో ఉన్నారన్నారు. కేవలం నలుగురు మాత్రమే ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆస్పత్రి భవనాల నిర్మాణ పనులు 95శాతం పూర్తి అయ్యాయని, పెయింటింగ్, ఫర్నిచర్ ఏర్పాటు చేస్తే త్వరగా ప్రారంభిచవచ్చన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఆరోగ్య రంగం మరింత విస్తరించడం పై ప్రజలు ఎన్నోఆశలు పెట్టుకున్నారన్నారు. కారణాలు ఏవైనా క్షేత్రస్థాయిలో ఈ రంగం మెరుగు పడాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా నే వైద్య పోస్టుల భర్తీ కోరుతూ వైద్య ఆరోగ్యశాఖ మంత్రికి, సంబంధిత ప్రిన్సిపల్ సెక్రటరీ కి పలుమార్లు వినతులు సమర్పించినా చర్యలు తీసుకోలేదని పెదవి విరిచారు. వెనుకపడ్డ ప్రాంతాలపై ఇప్పటికైనా శ్రద్ధ చూపి , సమస్య ను పరిష్కరించాలని సభా మూలకంగా ఆశాఖ మంత్రికి విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసం25న చలో కలెక్టరెట్

**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న నిర్వహించిన చలో కలెక్టరేట్ కార్యక్రమం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సమావేశం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈ ఎస్ వెంకటేష్ అధ్యక్షత వహించగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి జిల్లాలో ఆగిపోయిన జగనన్న ఇళ్లను, టీట్కో ఇళ్లను పూర్తి చేసి లబ్ధిదారులకు వెంటనే అప్పగించి, ప్రభుత్వం ప్రకటించిన విధంగా పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు ఇల్లు లేని పేదలందరికీ ఇవ్వాలని, ఇల్లు లేని నిరుపేదలకు పిల్లను నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు.స్మశానాలు లేక ఎవరైనా చనిపోతే వారిని దహన సంస్కారాలు చేయడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి గ్రామానికి స్మశానాలకు భూమిని కేటాయించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న ఉద్యోగ కార్మికులపై రాజకీయ వేధింపులు కొనసాగుతున్నాయని. ఉపాధి కూలీలకు పది వారాల కూలీలు బకాయిలు ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని , హంద్రీనీవా లైనింగ్ పనులు వలన రైతులకు నష్టం వాటిల్లుతుందని వాటిని వెంటనే ఆపాలని కాలువ లను వెడల్పు చేయడానికి కృషి చేయాలన్నారు. ఉచిత బస్సు పథకం పేరుతో



మహిళలను మోసం చేశారని, నెలకు రూ.1500 ఇస్తామని చెప్పి నిధులు కేటాయించలేదని విమర్శించారు. రాష్ట్ర ప్రజలపై విద్యుత్ భారాలు మోపారని, అవసరం లేకపోయినా అదానీకి కోట్లు కట్టబెట్టేందుకు మీటర్లు పెట్టారని, వాటిని ప్రజలు వ్యతిరేకింరాని తెలిపారు .రాష్ట్ర ప్రభుత్వంపై విద్యుత్ భారాలు పడుతున్నాయని, అధికారంలోకి రాకముందు శ్వేతపత్రం ప్రకటించిన చంద్రబాబు ఇప్పుడు దాన్ని పక్కనబెట్టేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నిటీపై ఈనెల 25న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జెడ్ పి శ్రీనివాసులు, జి ఎల్ నరసింహులు, జంగాలపల్లి పెద్దన్న, దిల్షాద్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



## విద్యార్థులకు సైకిల్ పంపిణీ..

రామగిరి మేజర్ న్యూస్: కనగానపల్లి మండలంలోని మామిళ్ళపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని బాలికల విద్యార్థులకు బుధవారం ఆర్డిటి వారి ఆధ్వర్యంలో ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏటి యల్ పద్మావతి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఆర్ డి టి ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టారని ఈ సందర్భంగా ఆర్డిటి వ్యవస్థాపకులు విన్సెంట్ ఫెర్రర్ ను చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డి ప్రమీల, స్పానిష్ ఫ్రెండ్స్, శారదా కావేరి, వెంకటేష్ ,రామకృష్ణ, పిఈటి శివారెడ్డి, జయచంద్ర, శివారెడ్డి ,శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నిర్మాణానికి విద్యుత్ శాఖ విరాళం..



లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి పంచాయతీ కార్యాలయం ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ దుర్గా దేవి ప్రెస్ క్లబ్ నిర్మాణానికి లేపాక్షి మండల విద్యుత్ శాఖ ఇంజనీర్ వెంకటేశులు వారి సిబ్బంది రూ.20 వేలు విరాళం బుధవారం కమిటీ సభ్యులకు అందజేశారు. వేగంగా ప్రెస్ క్లబ్ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలని ఆకాంక్షించారు. వారికి వారి సిబ్బందికి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చోళ సముద్రం జడ్పీ హైస్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు చంద్రశేఖర్, పాఠశాల ఉపాధ్యాయులు నిర్మాణానికి 10,000 విరాళం అందజేశారు. విరాళం అందజేసిన విద్యుత్ ఇంజనీర్లకు ఉపాధ్యాయులకు కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంపులు సద్వినియోగం చేసుకోండి



అగళి మేజర్ న్యూస్ : మండలంలో బుధవారం నుంచి గ్రామ, వార్డు సచివా లయాల్లో ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ యాదవేంద్ర తెలిపారు. ఇందులో భాగంగా మండలం లో 19 నుంచి 22 వరకు అగళి గ్రామసచివాలయం లో 25 నుంచి 28 వరకు మధుడి గ్రామసచివాలయం లో ప్రత్యేక ఆధార్ క్యాంపు లు నిర్వహించడం జరుగుతుందన్నారు.అలాగే 19 బుధవారం నుంచి 22 వరకు ఇరిగేపల్లి గ్రామసచివాలయం లో 25 నుంచి 26 వరకు ఇనగాలూరు గ్రామసచివాలయం లో 27 నుంచి 28 వరకు నరసంభూది గ్రామసచివాలయం లో ఆధార్ సేవలు అందుబాటులో వుంటాయని తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

## మామిడి తోట దగ్ధం

నార్పల,మేజర్ న్యూస్ :నార్పల మండల కేంద్రంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో మంటలు చెలరేగి మామిడి తోట దగ్ధమైంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు పున్నపు లక్ష్మి నారాయణకు చెందిన 4 ఎకరాల మామిడి చెట్లను సాగు చేస్తున్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూల్ వల్ల మామిడి చెట్లు దగ్ధమైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పంట చేతికి వచ్చే సమయంలో నష్టం జరగడంతో రైతు ఆవేదన వ్యక్తం చేశారు.దీంతో దాదాపు లక్షల రూపాయల పైన నష్టం వాటిల్లినట్లు తెలిపారు. ప్రమాదంలో పూర్తిగా నష్టపోయిన మామిడి తోటను ప్రభుత్వం స్పందించి తనకు సహాయం అందించాలని కోరారు.



# జేఎన్టీయూలో ముగిసిన ప్రీ ఇంటిగ్రేటెడ్ యోగ తెరిపి క్యాంప్




అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల మైదానం ఈనెల 15వ తేదీ నుంచి ఐదు రోజులపాటు నిర్వహించిన పతంజలి యోగా పీటం (ప్రీ ఇంటిగ్రేటేడ్ యోగా తెరఫి క్యాంపు) బుధవారం ముగిసింది. కార్యక్రమానికి యోగా శిక్షకులు రిత్ దేవ్ గురూజీ పాల్గొని ఐదు రోజులు యోగా క్లాసులను (ట్రైనింగ్) నిర్వహించారు. ఈ సందర్బంగా యోగా శిక్షకులు రిత్ దేవ్ గురూజీ మాట్లాడుతూ.. మనిషి శరీరం చేయగలిగే అత్యుత్తమ వ్యాయామాల్లో యోగా ప్రథమ స్థానాన్ని సంపాదించుకోవడమే కాకుండా, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఆదరణకు నోచుకుంటుందని, ఏ వ్యాయామంతో కూడా పోల్చి చూసినప్పటికీ కూడా యోగాలో చాలా విశిష్టమైన లక్షణాలు ఉన్నాయని, ఎవరైతే ఇప్పుడిప్పుడు యోగాని నేర్చుకుందాం అనుకుంటున్నారో, వారు తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే యోగకు 5 వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఇది కేవలం శరీరం పై మాత్రమే ప్రభావం చూపించదు. శరీరంతో పాటు మెదడు మరియు ఆత్మ ఇలా అన్నింటిని వృద్ధి చేయడంలో యోగ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. యోగాను ప్రతి ఒక్కరు సాధన చెయ్యాలని సూచించారు.

క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే ఆరోగ్యకరమైన జీవితాన్ని అనుభవించ వచ్చునని సూచించారు. కార్యక్రమానికి క్రమం తప్పకుండా ఐదు రోజులు జేఎన్టీయూఏ లో పనిచేస్తున్న భోధన, భోధనేతర సభ్యులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారని రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఈ యోగా శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు చాలా భాగుందని తెలియజేశారు. ఈ యోగా లో పట్టణ ప్రజలు, ఉద్యోగులు పాల్గొని, చివరి రోజున యోగా శిక్షకులు రిత్ గురూజీ ఘనంగా సన్మానించారు. పతంజలి తెరపి ప్రతినిధులు రవి, శర్మ గోవింద రెడ్డి పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు వెంటనే బిల్లులు చెల్లించండి

**-ఎంపీడీవోకు సిపిఐ కార్యదర్శి శివప్ప వినతి**

లేపాక్షి, మేజర్ న్యూస్: లేపాక్షి మండల వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి హామీ పథకంలో కూలీలకు గత 12 వారా లుగా బిల్లు అందలేదని వారికి వెంటనే బిల్లులు మంజూరు చేయాలని సిపిఐ మండల కార్య దర్శి శివప్ప డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం ఎంపీడీవో నరసింహమూర్తికి సిపిఐ నాయకులు వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా శివప్ప మాట్లాడుతూ మూడు నెలలుగా ఉపాధి కూలీలకు బిల్లులం దకపోతే వారు ఏం తినాలి.. ఎలా బత కాలని ప్రశ్నించారు. కనీసం మండే ఎండల్లో పనిచేస్తున్న కూలీలకు నీడ, మజ్జిగ, మంచి నీళ్ల సదుపాయాలు కల్పించాలన్నారు. అంతే కాకుండా ఎన్నో రోజుల నుండి ఉపాధి కూలీలకు అందాల్సిన పనిముట్లు అందలేదన్నారు. ఈ విషయంపై ప్రత్యేక వెంటనే బిల్లు లు మంజూరు అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. దీనిపై స్పందించిన ఎంపీడీవో జిల్లా సంబంధిత అధికారులు ఈ విషయం



తెలిపే వెంటనే జిల్లాలో మంజూరు అయ్యే విధంగా చూస్తున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిపిఐ నాయకుడు నారాయణరెడ్డి సహాయ కార్యదర్శి గౌతమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ అమూల్య మృతి

అగళి మేజర్ న్యూస్ :మండల పరిధిలోని జంగమర హళ్లి గ్రామానికి చెందిన రమేష్ వన్నమ్మ ల చిన్న కుమార్తె అమూల్య (17) బెంగుళూరు లోని విక్టోరియా ఆసుపత్రి లో చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు తెలిసింది. అమూల్య పదవ తరగతి వరకు చదువుకుని ఇంటిలోని ఉంటూ గొర్రెలు మేపుతూ ఉండేది. కాని గత 15 రోజులు క్రితం జరిగిన అనూహ్య పరిణామలకు జీవితం పై విరక్తి చెంది ఇంట్లో నే పెట్రోల్ పోసుకొని నిప్పంటించు కోవడం తో ఆమె ను కుటుంబీకులు బెంగళూరు లోని విక్టోరియా హాస్పిటల్ కు తీసుకెళ్లి చికిత్స అందిస్తుండేవారు. చికిత్స పొందుతూ బుధవారం అమూల్య ఆసుపత్రి లోనే తుది శ్వాస విడిచినట్లు ఎస్ ఐ వీరేష్ తెలిపారు.

## విద్యార్థులకు పెన్నులు పంపిణీ



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని మోడల్ స్కూల్ లో పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు కిష్టా హెూటల్ నిర్వాహకుడు, జనసేన యువ నాయకుడు గోపిన రాంప్రసాద్ దాదాపు 750 పెన్నులు పంపిణీ చేశారు. వాటిని మండల విద్యాధికారి తిరుపాల్ నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. గోపెన రాంప్రసాద్ మాట్లాడుతూ పదవ తరగతి రాస్తున్న విద్యార్థిని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏకాగ్రతతో సంతోషంగా పరీక్షలు రాసి మనోధైర్యం గా ఉండాలని నేటి విద్యార్థులు రాబోవు తరాలకు ఆదర్శమని తెలిపారు. సహాయగుణం తో విద్యార్థినీలకు పెన్నులు అందజేసిన దాత పలువురు అభినందించారు.

## జీవ వైవిధ్య పంటలపై అవగాహన కార్యక్రమం

శింగనమల,మేజర్ న్యూస్ :శింగనమల మండలంలో సోదనపల్లి యూనిట్ పెద్దమట్లగొంది గ్రామంలో సిటీఎల్ఓ డిపిఎం లక్ష్మా నాయక్ ఆదేశాల మేరకు రైతు ఓబులేష్ పొలం 2 ఎకరాలలో పిఎండిఎస్ 6 రకాల ప్రధాన పంటలు, 20 రకాల జీవ వైవిధ్య పంటలు విత్తనాలను బీజామృతంతో శుద్ధిచేసి ఘన జీవామృతంతో విత్తడం జరిగింది.పిఎండిఎస్ వలన భూమిలో అన్ని రకాల పోషకాలు అందుబాటులో ఉంటాయి. 50 శాతం కలుపు రాదని భూమిలో తేమ నిల్వ శక్తి పెరుగుతుంది. భూమి కోతకు గురికాదని పంట దిగుబడి పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎల్ వన్ ఎల్ శ్రీ మహిళా సంఘ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

